


# పుష్కరాల ఘాట్లకు వెళ్లే రోడ్లను నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**మంథని పుష్కర ఘాటు వద్ద హెలిప్యాడ్ ఏర్పాటు చేయాలి**

**పెద్దపల్లి ప్రతినిధి, ఏప్రిల్ -10 ప్రజా జ్యోతి;**

పుష్కరాల ఘాట్లకు వెళ్లే రోడ్లను నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలనిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, ఇంజనీరింగ్ చీఫ్ మోహన్ నాయక్*తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయం లో ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, నీటిపారుదల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. 2





# ఆయుర్వేద, యునాని, హోమియోపతి వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ 10 ప్రజా జ్యోతి;**

ఆయుర్వేద, యునాని, హోమియోపతి వైద్య సేవలను రోగులు సద్వినియోగం చేసుకోవాలని *జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శుక్రవారం పెద్దపల్లి జిల్లా వైద్యశాఖ ఆధ్వర్యంలో జిల్లా ఆస్పత్రి ఆవరణలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన ఉచిత ఆయుష్ వైద్య శిబిరాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రారంభించారు. 2



# మొక్క జొన్న కేంద్రం ప్రారంభం

**మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**గొల్లపెల్లి ఏప్రిల్ 10 ప్రజాజ్యోతి**

గొల్లపెల్లి కేంద్రం లోని వ్యవసాయ మార్కెట్ లో కలెక్టర్ ఆర్డీవో తో కలిసి మొక్క జొన్న కేంద్రం ప్రారంబించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతు ఆర్దిక ఇబ్బందులు ఉన్న అన్నదాతకు అండగా సర్కార్కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలిరాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందిగా ఉన్నప్పటికీ రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం డి సి ఎం ఎస్ ల ద్వారా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు అండగా నిలుస్తుందని 2



# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

2 **తిమ్మాపూర్ ఏప్రిల్ 10 (ప్రజాజ్యోతి):**రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థికపరమైన ఇబ్బందులున్నప్పటికీ సంక్షేమ పథకాలు కొనసాగిస్తామని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.

# పోషణ్ పక్షోత్సవాన్ని పకడ్బందీగా నిర్వహించాలి..

**అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే**



**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 10 (ప్రజాజ్యోతి )**

పోషణ్ పక్షోత్సవాన్ని అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే పేర్కొన్నారు.శుక్రవారం అడిషనల్ కలెక్టర్ ఛాంబర్ లో పోషణ్ పక్షం కార్యక్రమం విజయవంతానికి 2

## పుష్కరాల ఘాట్లకు వెళ్లే రోడ్లను నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలి

**(మొదటి పేజీ తరువాయి)**
ఈ సందర్భంగా *జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ,* జిల్లాలోని మంథని, గోలివాడ గోదావరిఖని పుష్కర ఘాట్లకు వెళ్లే రహదారులను నిర్ణీత సమయంలో గా పూర్తి చేయాలని, పుష్కరాల సమయంలో గోలివాడ సమ్మక్క సారలమ్మ జాతర వద్ద రోజుకు 30 వేల మంది భక్తులు వస్తారనే అంచనా తో శాశ్వత అభివృద్ధి పనులు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. గోదావరిఖని సమ్మక్క సారలమ్మ జాతర వద్ద 50 శాతం వరకు శాశ్వత పనులు పూర్తయ్యాయని, అక్కడ స్నానాల ఘాట్, కళ్యాణ కట్ట, పిండె ప్రధానం చేసే స్థలం ఏర్పాటు పనులు రోజుకు లక్ష మంది భక్తులు వచ్చిన తట్టుకునేలా చేపట్టాలన్నారు. సుందిళ్ల గ్రామంలోని లక్ష్మీ నరసింహా స్వామి దేవాలయం వద్ద రోడ్ల మరమ్మత్తు పనులు, బ్యారెజీ వద్ద రోడ్డు డబుల్ లైన్ చేయాలన్నారు. మంథని గౌతమేశ్వర ఆలయం వద్ద గోదావరి పుష్కరాల సమయంలో రోజుకు రెండు లక్షల వరకు భక్తులు వచ్చే అవకాశం ఉందని , ఇక్కడ సురబండేశ్వర్ స్వామి టెంపుల్ నుండి శివాలయం వరకు ఉన్న ఘాట్ వద్ద ఇన్ & ఔట్ ఏర్పాట్లు చేయాలని అన్నారు.
ఈ సమావేశంలో ఆర్ అండ్ బి ఇఇ బావ్ సింగ్, మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## పోషణ్ పక్షోత్సవాన్ని పకడ్బందీగా నిర్వహించాలి..

**(మొదటి పేజీ తరువాయి)**
తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని అధికారులు అందరూ కలిసి విజయవంతం చేయాలని పేర్కొన్నారు. చిన్నారులను ఫిజికల్ ఆక్టివిటీలో పార్టిసిపేట్ చేయించాలన్నారు. చిన్నారులకు హెల్త్ ఫుడ్ న్యూట్రిషన్ ఫుడ్ సమయానికి అందించాలన్నారు.వారిని అన్ని రంగాల్లో తీర్చిదిద్దాలన్నారు. ఈనెల తొమ్మిది నుంచి ప్రారంభమైన పోషణ్ పక్షం కార్యక్రమాలను పక్కాగా నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా మహిళా సంక్షేమ అధికారి సరస్వతి డి ఐ ఓ సాజిదా సిడిపివోలు డిఆర్డిఏ మెప్మా విద్య హెల్త్ శాఖ అధికారులు పాల్గొన్నారు.



## భీముని మల్లారెడ్డిపేటలో నూతన విద్యుత్ సబ్‌స్టేషన్ స్థల పరిశీలన

**గంభీరావుపేట ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి):**గంభీరావుపేట మండలంలోని భీముని మల్లారెడ్డిపేట గ్రామంలో నూతనంగా మంజూరైన విద్యుత్ ఉపకేంద్రం (సబ్ స్టేషన్) నిర్మాణానికి అధికారులు శుక్రవారం రోజునసిరిసిల్ల డివిజనల్ ఇంజనీర్ (డి.ఈ) ఎన్. అంజయ్య నేతృత్వంలో ఏడీఈ శ్రీనివాస్, ఏఈ ఆనంద్, గంభీరావుపేట డైరెక్టర్ జి. నారాయణరావు, సర్పంచ్ మహేష్ మరియు ఉపసర్పంచ్ బాబు లు స్థల పరిశీలన చేశారు.ఈ సందర్భంగా డి.ఈ అంజయ్య మాట్లాడుతూ, రోజురోజుకూ పెరుగుతున్న విద్యుత్ లోడ్‌కు అనుగుణంగా, వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తును అందించడమే లక్ష్యంగా ఈ సబ్ స్టేషన్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దీనివల్ల భీముని మల్లారెడ్డిపేటతో పాటు శ్రీ గాద, రామానుజపూర్ గ్రామాల్లో లోవోల్టేజ్ సమస్యలు తొలగిపోతాయని, నిరంతరాయ విద్యుత్ సరఫరా సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. ఎన్పీడీసీఎల్ ద్వారా మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆయన వివరించారు.

# మొక్క జొన్న కేంద్రం ప్రారంభం


**(మొదటి పేజీ తరువాయి)**
రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారుశుక్రవారం గొల్లపల్లి మండలంలోని వ్యవసాయ మార్కెట్ లో మక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది రైతులు ధర్మపురి నియోజకవర్గంలో అధికంగా మొక్కజొన్నసాగు చేశారని అన్నారు ధర్మపురి నియోజకవర్గంలోని ధర్మపురి వెల్గటూర్ బుగ్గారం గొల్లపల్లి పెగడపల్లి మరియు ఎండపల్లి మండలాల్లో సీజన్ లో 4898 ఎకరాల్లో మొక్కజొన్న పంట సాగు చేశారని మంత్రి తెలిపారుఆరు మండలాల్లో సుమారుగా 1.46 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని వ్యవసాయ అధికారులు అంచనా వేశారని మంత్రి తెలిపారు రైతులు పెద్ద ఎత్తున పంట సాగు చేసిన నేపథ్యంలో రైతులకు మద్దతు ధర కల్పించాలని ప్రభుత్వం మక్కజోన్నల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి వివరించారురైతులు పండించిన పంటను దళారులు క్వింటాలుకు రూ 1600 మాత్రమే చెల్లించి కొనుగోలు చేస్తున్నారని మంత్రి వివరించారు రైతులకు మద్దతు ధర అందించాలని ప్రజా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తుందని మంత్రి తెలిపారు రైతులు కొనుగోలు కేంద్రాల్లో మొక్కజొన్నలు విక్రయించి క్వింటాలుకు రూ 2400 మద్దతు ధర పొందాలని మంత్రి కోరారుగత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఏనాడు రైతుల సమస్యలు పట్టించుకోలేదని మంత్రి అన్నారు ధాన్యం కొనుగోలు లో క్వింటాల్ కు నాలుగు కిలోల కోత విధించారని మంత్రి అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం గడిచిన రెండు సంవత్సరాలుగా ఎలాంటి కోత లేకుండా రైతులు పండించిన పూర్తి ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని మంత్రి తెలిపారు ఈ కార్యక్రమం లో ఎమ్మార్వో ఎండీ మజీద్ మార్కెట్ చైర్మన్ భీమ సంతోష్ వైస్ చైర్మన్ పురుపాటి రాజిరెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి వెంగాళాపూర్ గ్రామా సర్పంచ్ మేడిపెల్లి రాంరెడ్డి రాఘుపట్నం సర్పంచ్ భవాని అరవింద్ గౌడ్ మరియు వివిధ గ్రామాల సర్పంచ్లు ఉప సర్పంచ్లు అధికారులు నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

**(మొదటి పేజీ తరువాయి)**
శుక్రవారం ఎల్ఎండీ కాలనీలోని ప్రజా భవన్ లో ఆయన తిమ్మాపూర్ మండలానికి చెందిన143 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం కొనసాగుతున్నదని, ఆర్థికపరిస్థితిని కారణంగా చూపుతూ సంక్షేమ పథకాలను ఆపబోమని స్పష్టం చేశారు. ఎన్ని కష్టాలు ఎదురైనా ఆ పథకాలను కొనసాగిస్తూ ముందుకు వెళతామన్నారు. గతంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల కోసం ఎదురు చూడాల్సి వచ్చేదని, ప్రస్తుతం అలాంటి పరిస్థితి లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఇప్పటి వరకు 24విడుతల్లో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశామని, 24వ విడుతలో 143 మందికి 40.94 లక్షల రూపాయలు మంజూరు కాగా, వాటిని ఇప్పుడు చెక్కుల రూపేణా పంపిణీ చేస్తున్నట్టు ఎమ్మెల్యే చెప్పారు.
ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండారి రమేశ్, మాజీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు, శ్రీగిరి రంగారావు, మాజీ ఎంపిపి కుంట రాజేందర్ రెడ్డి,సర్పంచ్ పొన్నాల సంపత్ ఉప సర్పంచ్ కేతిరెడ్డి ఎల్లారెడ్డి,మామిడి అనిల్ కుమార్, తమ్మనవేణి రమేశ్ యాదవ్, చింతల లక్ష్మారెడ్డి,అల్లాడి రఘునాథరావు (చంటి ),గొట్టెముక్కుల సంపత్ రెడ్డి, బుధారపు శ్రీనివాస్, తమ్మనవేణి రాములు యాదవ్,ఎల్క రాజు, రెడ్డి రాజు, పోలు రాము, రమేశ్, గోదారి తిరుపతి,తదితరులు పాల్గొన్నారు.

## కొండాపూర్ లో చౌడాలమ్మ జాతర

**కోనరావుపేట, ఏప్రిల్.10(ప్రజాజ్యోతి)**కొనరావుపేట మండలం కొండాపూర్ గ్రామంలో చౌడాలమ్మ తల్లి జాతర మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఇట్టి జాతర మహోత్సవానికి ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారి కృపతో పాడిపంటలు బాగా పండి రైతులు సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోనరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు చేపూరి గంగాధర్ గుప్తా, మండల అధ్యక్షులు ఫిరోజ్ పాషా, సర్పంచ్ వంకాయల గౌతమి, కోనరావుపేట ఎస్సై కే ప్రశాంత్ రెడ్డి,మాజీ జడ్పీటీసీలు బండ నరసయ్య యాదవ్, గొట్టే రుక్మిణి, నిమ్మ పెల్లి ఉపసర్పంచ్ మానుక సత్యం, డైరెక్టర్ అజీమ్ ఫాష, నాయకులు సదానందం, నందు గౌడ్, పాల్గొన్నారు.



## ఆయుర్వేద, యునాని, హోమియోపతి వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**(మొదటి పేజీ తరువాయి):**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,* ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆయుర్వేద, హోమియో, యునాని మెగా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని, జిల్లా ఆయుష్ ఆస్పత్రిలో రోజు 100నుండి 120 మంది బయటి రోగులు వైద్య సేవలు వినియోగించుకుంటున్నారని, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని అవసరమైన మందులు , వైద్యులు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తున్నారని జిల్లా ప్రజలు వైద్య సేవలను వినియోగించుకోవాలని కలెక్టర్ అన్నారు.అంతకంటే ముందు వైద్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రకరకాల యునాని, ఆయుర్వేదిక్, హోమియోపతి మెగా వైద్య శిబిర మందుల ప్రదర్శనను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆరోగ్య వైద్యశాఖ అధికారి డాక్టర్. ప్రమోద్ కుమార్, జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్. శ్రీధర్, ఆయుష్ వైద్యులు ,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## చలివేంద్రం ప్రారంభించిన: అదనపు కలెక్టర్ డి.వేణు

**పెద్దపల్లి ప్రతినిధి, ఏప్రిల్-10 ప్రజా జ్యోతి;**పెరుగుతున్న ఎండల దృష్ట్యా కలెక్టరేట్‌కు వచ్చే ప్రజల సౌకర్యార్థం సమీకృత కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు.శుక్రవారం అదనపు కలెక్టర్ డి.వేణు పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ,వేసవి కాలంలో ఎండ తీవ్రత అధికంగా ఉన్నందున కార్యాలయాలకు వచ్చే ప్రజలు దాహార్తిని తీర్చుకోవడానికి ఈ చలివేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందని, సామాజిక బాధ్యతతో ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం శుభపరిణామమని అన్నారు. ప్రజలు వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అత్యవసరమైతే తప్ప మధ్యాహ్నం వేళల్లో బయటకు రాకూడదని సూచించారు. ఈ చలివేంద్రంలో ప్రతిరోజూ స్వచ్ఛమైన త్రాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో , కలెక్టరేట్ పరిపాలన అధికారి బి ప్రకాష్, కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది, పాల్గొన్నారు.




## బడి బాట పై, ఉపాధి హామీ చోట అవగాహన,

**ఎండపల్లి, ఏప్రిల్ 10,ప్రజా జ్యోతి** బడి బాట కార్యక్రమంలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో పిల్లల విద్యపై అవగాహన పెంచే విధంగా జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామంలో ఉపాధి హామీ పనులు జరిగే ప్రదేశాలకు ,ఉపాధ్యాయులు, అధికారులు వెళ్లి కూలీలతో సమావేశం నిర్వహించారుఉపాధి హామీ కూలీల పిల్లలు, బడి బయట ఉండకుండా, పనికి తీసుకు వెళ్లకుండా ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని, తల్లిదండ్రులకు చదువు ప్రాముఖ్యతను వివరించి, ప్రభుత్వ పాఠశాలల ప్రోత్సాహం గురించి సర్కారు బడులలో ఉన్న ఉచిత సౌకర్యాల గురించి వారికి తెలియజేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్.గొల్లపెల్లి మల్లేష్‌గౌడ్. ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునిందర్.గ్రామ శాఖ అధ్యక్షులు బిసగోని సత్యం గౌడ్.వార్డు,సభ్యులు, పాలకుర్తి తిరుపతి గౌడ్. మూల ప్రశాంత్ గౌడ్.ఉపాధి హామీ సహాయకులు పొన్నం రాజు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## తుర్కకాశ సంక్షేమ సంఘం కమిటీ ఎన్నిక

**కథలాపూర్, ఏప్రిల్ 10(ప్రజాజ్యోతి):** కథలాపూర్ మండలంలో తెలంగాణ రాష్ట్ర తుర్కకాశ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మండల, గ్రామ కమిటీలను శుక్రవారం ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షులు షేక్ బడేసాబ్ ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షులు షేక్ ఇమామ్ ఆధ్వర్యంలో కమిటీలను ఎన్నుకున్నారు. ఈ మేరకు మండల కమిటీ అధ్యక్షుడిగా సయ్యద్ హుస్సేన్, ఉపాధ్యక్షుడిగా సయ్యద్ మౌలాన, ప్రధాన కార్యదర్శిగా షేక్ రషీద్, సలహాదారుగా సయ్యద్ బాషు, క్యాషియర్‌గా సయ్యద్ కమల్‌ను ఎన్నుకున్నారు. సంఘ సభ్యులు నూతన కమిటీ సభ్యులకు శాలువ కప్పి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు, సయ్యద్ అలీమ్, సయ్యద్ అలీ, షేక్ కరీం, సయ్యద్ షాదుల్ల తదితరులు పాల్గొన్నారు.

### తాళ్ల ధర్మారంలో రూ. 10 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం:

## ప్రారంభించిన సర్పంచ్ చల్ల వినోద లక్ష్మణ్

**బీర్ పూర్, ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి):** బీర్ పూర్ మండలం తాళ్ల ధర్మారం గ్రామంలో అభివృద్ధి పనులు వేగవంతంగా సాగుతున్నాయి. ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార ్ సహకారంతో, సుమారు 10 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న నూతన సీసీ రోడ్డును శుక్రవారం సర్పంచ్ చల్ల వినోద లక్ష్మణ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే సహకారంతో గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రజల సౌకర్యార్థం మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బత్తుల పద్మ రాజేష్, వార్డ్ మెంబర్లు పర్వతం జ్యోతి రాజమౌళి, నల్ల సత్యం రెడ్డి, మాడిశెట్టి శ్రీనివాస్, నారపాక శేఖర్, సదాల లతా జగదీష్, భూపతి అనిత నర్సింగ్, గరిగంటి భీమక్క పాల్గొన్నారు. అలాగే ఏఎంసీ డైరెక్టర్ ఏనుగు జోగి రెడ్డి, మాజీ సర్పంచ్లు నల్ల మైపాల్ రెడ్డి, జూపల్లి మల్లేశం, మాజీ ఎంపీటీసీ నారపాక రామ రమేష్ తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భీమేష్, పంచాయతీ కార్యదర్శి ఆదిత్య రాజ్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



# భార్య, ఇద్దరు పిల్లల మృతికి కారణమైన నిందితుడు అరెస్ట్

***14 ఏళ్లుగా పరారీలో ఉన్న నిందితుడికి రిమాండ్***



**ముస్తాబాద్, ఏప్రిల్ 10 ( ప్రజా జ్యోతి ):**రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం మొర్రాయిపల్లి గ్రామానికి చెందిన బోయిని ఆంజనేయులు (27) అనే వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. భార్య మరియు ఇద్దరు పిల్లల మృతికి కారణమైన కేసులో అతడు గత 14 ఏళ్లుగా పరారీలో ఉన్నాడు. జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే వివరాల ప్రకారం, ఆంజనేయులు 2007లో భాగ్యలక్ష్మిని వివాహం చేసుకున్నాడు. వీరికి ఇద్దరు కుమార్తెలు శ్రీనిధి (5), నైపున్య (2) ఉన్నారు. 2012లో భాగ్యలక్ష్మి మూడవసారి గర్భవతిగా ఉన్న సమయంలో, మళ్లీ ఆడపిల్ల పుడుతుందని అనుమానంతో భర్త ఆంజనేయులు మరియు అత్తమామలు ఆమెను మానసికంగా, శారీరకంగా వేధించారు.

ఈ వేధింపులను తట్టుకోలేక భాగ్యలక్ష్మి తన ఇద్దరు పిల్లలతో కలిసి ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటనపై అదే ఏడాది కేసు నమోదు కాగా, అప్పటి నుండి ఆంజనేయులు పరారీలో ఉన్నాడు. అనంతరం న్యాయస్థానం అతనిపై నాన్‌బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. ఇటీవల జిల్లా టాస్క్‌ఫోర్స్ మరియు ముస్తాబాద్ పోలీసులు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి, సాంకేతిక ఆధారాలతో హైదరాబాద్‌లో నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం కోర్టులో హాజరుపరచగా న్యాయస్థానం రిమాండ్ విధించింది.

**బాధిత కుటుంబానికి న్యాయం దిశగా ముందడుగు**

భాగ్యలక్ష్మి తల్లి ఎల్లవ్వ, తన కూతురు మరియు మనవరాళ్లకు న్యాయం కోసం 13 సంవత్సరాలుగా పోరాడుతున్నట్లు తెలిపారు. ఈ నెల 6వ తేదీన జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేయగా, వెంటనే స్పందించిన పోలీసులు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి కేవలం మూడు రోజుల్లోనే నిందితుడిని అరెస్ట్ చేశారు.ఈ సందర్భంగా ఎల్లవ్వ జిల్లా పోలీసులకు, ప్రత్యేక బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

**పోలీసుల పనితీరుకు ప్రశంసలు***

నిందితుడిని పట్టుకోవడంలో ప్రతిభ చూపిన టాస్క్‌ఫోర్స్ ఇన్స్పెక్టర్ నటేష్, ముస్తాబాద్ ఎస్ఐ గణేష్ మరియు సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు



## పెద్దపల్లి బస్టాండ్‌లో చలివేంద్రం ప్రారంభించిన చైర్మన్ నూగుల మల్లయ్య

**పెద్దపల్లి ప్రతినిధి ఏప్రిల్ 10 ప్రజా జ్యోతి;**పెద్దపల్లి పట్టణంలోని బస్టాండ్‌లో ప్రయాణికుల సౌకర్యార్థం ఐటీఐ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య ప్రారంభించారు. వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఐటీఐ మైదానంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యుల అభ్యర్థన మేరకు ఎమ్మెల్యే విజ్జన్న వాకింగ్ ట్రాక్, విద్యుత్ దీపాలు, ఓపెన్ జిమ్ వంటి వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. త్వరలోనే ఈ పనులు ప్రారంభమవుతాయని చెప్పారు. అలాగే పట్టణంలోని మరికొన్ని ప్రాంతాల్లో కూడా చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఐటీఐ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కొట్టే లక్ష్మయ్య మాట్లాడుతూ గత పదేళ్లుగా తమ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం చలివేంద్రం నిర్వహిస్తున్నామని తెలిపారు. చైర్మన్ నూగిల్ల మల్లయ్య చేతుల మీదుగా చలివేంద్రం ప్రారంభించడం సంతోషకరమని అన్నారు. చైర్మన్ సూచన మేరకు పట్టణంలోని మరికొన్ని చౌరస్తాల్లో కూడా చలివేంద్రాలు ఏర్పాటు చేస్తామని వెల్లడించారు.వాకింగ్ ట్రాక్, విద్యుత్ దీపాలు తదితర వసతుల కోసం సహకారం అందిస్తున్న ఎమ్మెల్యే విజ్జన్నకు, మున్సిపల్ చైర్మన్ మల్లయ్యకు అసోసియేషన్ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.వార్డుల కౌన్సిలర్లు మోలుగురి కమల్, కొమ్ము సుధాకర్, గుజ్జుల కుమార్, అసోసియేషన్ ఉపాధ్యక్షులు గుంటి కుమార్, బోర్డు సభ్యుడు అతిఫ్, ఈసీ సభ్యుడు వైద దశరథం, సభ్యులు సంపంగి నర్సింములు, వరాల రాజయ్య, గుర్రాల రాజు, చింద్రాల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి 'ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా ఊరట - ₹2 లక్షల చెక్కు పంపిణీ

**బీర్ పూర్, ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి):** బీర్ పూర్ మండల కేంద్రానికి చెందిన కల్వకోట చంద్రశేఖర్ (47) గత కొన్ని నెలల క్రితం అనారోగ్యంతో మరణించిన విషయం తెలిసిందే. అయితే, ఆయనకు స్థానిక తెలంగాణ గ్రామీణ బ్యాంకు లో ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన పథకం ఉండటంతో, ఆయన కుటుంబానికి ఆర్థిక భరోసా లభించింది.సారంగాపూర్ సీ.ఎఫ్.ఎల ్ కౌన్సిలర్లు మరియు బీర్ పూర్ బ్యాంక్ మేనేజర్ విక్రమ్ ప్రత్యేక చొరవతో, మృతుడి భార్య (నామినీ) కల్వకోట పుష్పలతకు ₹2,00,000/ (రెండు లక్షల రూపాయల) విలువైన బీమా చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ విక్రమ్ మాట్లాడుతూ, సామాన్య ప్రజలకు ఆపద కాలంలో బీమా పథకాలు ఎంతో అండగా నిలుస్తాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ బ్యాంకుల్లో అందుబాటులో ఉన్న ఇలాంటి ప్రభుత్వ బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

అనంతరం సీ.ఎఫ్.ఎల్ కౌన్సిలర్లు మాట్లాడుతూ, ఆర్థిక లావాదేవీల పట్ల జాగ్రత్తగా ఉండాలని మరియు పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బందితో పాటు కౌన్సిలర్లు విజయ్ కుమార్, వనజ, సౌజన్య, మరియు బీ.సి లు, సీ.ఎ లు పాల్గొన్నారు.



## చిన్నారులకు సమతుల్య ఆహారం అందించాలి

**రాయికల్, ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి)** చిన్నారుల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు రోగ నిరోధక శక్తికి,మానసిక వికాసానికి సమతుల్యమైన ఆహారం అందించాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ అనుహ్య అన్నారు.శుక్రవారం రాయికల్ మండలం ఇటిక్యాల సెక్టార్ లోని ఇటిక్యాల గ్రామంలో గల మూడవ అంగన్వాడీ కేంద్రంలో చిన్నారుల పెరుగుదలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సూపర్వైజర్ మాట్లాడుతూ.....0 నుండి 6 సంవత్సరాల వయస్సు గల చిన్నారుల పెరుగుదల వివరాలు తీసుకొని సమతుల్య ఆహారం, ఆహార లోపం దాని ప్రభావాల గురించి వివరించారు.కాగా చిన్నారులకు సమతుల ఆహారం ఇవ్వడం వల్ల మానసిక శారీరక ఎదుగుదలపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతాయని,చిన్నతనంలోనే ఆరోగ్యకరమైన సమతుల్య ఆహారం అందించాలన్నారు.



ఈ కార్యక్రమంలో సర్పంచ్ నీరటి శ్రీనివాస్, వార్డు సభ్యురాలు మలానీ, అంగన్వాడీ టీచర్లు, గర్భిణీలు,బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధే ప్రతిపక్షాలకు సమాధానం

**ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్**



**రాయికల్, ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి)** జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని, ప్రతిపక్షాల విమర్శలకు అభివృద్ధి పనులతోనే సమాధానం చెబుతానని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. రాయికల్ మండలంలోని ఉప్పుమడుగు గ్రామంలో రూ.10 లక్షలతో మహిళా సంఘ భవనానికి, రామాజీపేట, జగన్నాథ్‌పూర్ గ్రామాల్లో రూ.20 లక్షల చొప్పున గ్రామపంచాయతీ భవనాలకు, రూ.10 లక్షల చొప్పున మహిళా సంఘ భవనాలకు ఆయన శంకుస్థాపనలు చేశారు. రామాజీపేట గ్రామంలో సీసీ కెమెరాలను ప్రారంభించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యాభివృద్ధికి ముఖ్యమంత్రి ప్రత్యేక కృషి చేస్తున్నారని తెలిపారు. విద్య ద్వారానే సమాజంలో గౌరవం లభిస్తుందని పేర్కొన్నారు. ఉప్పుమడుగు గ్రామంలో రూ.4 కోట్లతో నిర్మిస్తున్న కస్తూర్బా పాఠశాల, కళాశాల పనులు దాదాపు పూర్తయ్యాయని, జూన్ నాటికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. నూతన భవనంతో అదనంగా 100 మంది బాలికలకు విద్యావకాశం కలుగుతుందని వెల్లడించారు. జగిత్యాలలో మహిళా డిగ్రీ కళాశాల ఏర్పాటుతో విద్యార్థినులకు ఎంతో ఉపయోగం కలుగుతుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లుగా భావించి ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సన్నబియ్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు వంటి పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. రైతు భరోసా, రుణమాఫీ ద్వారా రైతులకు ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. జగిత్యాల జిల్లాకు అత్యధిక పల్లె దవాఖానలు, ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని చెప్పారు. గ్రామ గ్రామాన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పండుగలా కొనసాగుతున్నాయని, మట్టి, ఇసుక సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. రాష్ట్రంలో విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందన్నారు. వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామాల్లో నీటి వృథా లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.జగన్నాథ్‌పూర్ బ్రిడ్జి నిర్మాణానికి నిరంతరం కృషి చేస్తున్నానని, ఈ విషయమై ఢిల్లీలో కేంద్ర మంత్రిని కూడా కలిసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యమంత్రి, సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దృష్టికి కూడా ఈ అంశాన్ని తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు. చెక్‌డ్యామ్ నిర్మాణంతో జగన్నాథ్‌పూర్‌లో భూగర్భజలాలు పెరిగి వ్యవసాయం మెరుగుపడిందన్నారు. అన్ని కుల సంఘాల భవనాలకు నిధుల మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చిరంజీవి, డీఈ మిలింద్, సర్పంచులు పరాచ శంకర్, రోజా, బెజ్జంకి మోహన్, ఉపసర్పంచ్ మల్లయ్య, సుధీర్ రెడ్డి, గంగాధర్, ఆత్మ చైర్మన్ కాటిపెల్లి గంగారెడ్డి, మండల నాయకులు కోల శ్రీనివాస్, రవీందర్ రావు, ఏనుగు మల్లారెడ్డి, సంధ్యారాణి, సురేందర్ నాయక్, గన్నె రాజిరెడ్డి, శేఖర్ రెడ్డి, తంగేళ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అగ్నికి ఆహుతైన హరితహారం చెట్లు

- రహదారి పక్కనే అగ్ని ముప్పు... అధికారుల మౌనం!
- అగ్నికి ఆహుదైన హరితహారం చెట్లు
- మండల పరిషత్ అధికారులు నిర్లక్ష్యానికి నిదర్శనం
- పర్యవేక్షణ కరువు పట్టించుకోని యంత్రాంగం



**కథలాపూర్, ఏప్రిల్ 10(ప్రజాజ్యోతి):** లక్షలాది రూపాయల ప్రజాధనం వెచ్చించి నాటి, పెంచిన హరితహారం మొక్కలు అధికారుల ఉదాసీనతతో అగ్నికి ఆహుతవుతున్నాయి. మండలంలోని పోసానిపేట దుంపేట దారిలో అవెన్యూ ప్లాంటేషన్‌లో భాగంగా హరితహారంలో పెంచిన చెట్లు అగ్నికి ఆహుతయ్యాయి. పోసానిపేట శివారులో శుక్రవారం సాయంత్రం వ్యవసాయ భూమిలో వ్యర్థాలకు నిప్పు పెట్టడంతో ప్రక్కనే ఉన్న హరితహారం చెట్లు మంటల్లో కాలిపోయాయి. కాలిన చెట్ల కొమ్మలు విరిగి రోడ్డుపై పడిపోవడంతో ప్రయాణికులకు ప్రమాదకరంగా మారిన దృశ్యం ప్రజాజ్యోతి కెమెరాకు చిక్కింది. ప్రయాణికులకు నీడ కల్పించేందుకు రోడ్ల పకన కొన్నేళ్లుగా చెట్లను పెంచుతున్నారు. అయితే వీటిని కాపాడాల్సిన మండల పరిషత్ అధికారులు మచ్చుకైనా పట్టించుకోవడం లేదు. ఈ క్రమంలో రోడ్ల పకన మంటలు అంటుకొని చెట్లు ఆహుతవుతున్నాయి. గతంలో కూడా ఇదే గ్రామ పరిధిలో అవెన్యూ ప్లాంటేషన్‌లో నాటిన చెట్లు కాలిపోయాయి. అయితే రోడ్డుకు అనుకోని ఉన్న హరితహారం చెట్లపై సంబంధిత అధికారులు ఎలాంటి జాగ్రత్త చర్యలు తీసుకోకపోవడం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. పైగా రహదారి పక్కనే విరిగిపడి ఉన్న చెట్టు కొమ్మలు వాహనదారులకు ప్రమాదకరంగా మారాయి. ముఖ్యంగా రాత్రి వేళల్లో ప్రయాణించే వారికి ఇది మరింత ప్రమాదకర పరిస్థితి నెలకొంది. హరితహారంలో భాగంగా ఏర్పాటు చేసిన అవెన్యూ ప్లాంటేషన్లు అగ్నికి ఆహుతవుతున్నాయి. పర్యావరణ పరిరక్షణతో పాటు, ఆరోగ్య తెలంగాణే ధ్యేయంగా కోట్లాది రూపాయల ఖర్చుతో పెంచిన మొక్కలు బుగ్గిపాలవుతున్నాయి. ఇన్నాళ్లూ నిత్యం సంరక్షణతో నడి ఎండల్లో సైతం ఆకుపచ్చ రంగును సంతరించుకుని ఉండగా, మండల పరిషత్ అధికారుల కనీస పర్యవేక్షణ కరువవడం, అధికార నేతలు చోద్యం చూస్తుండడంతోనే ఈ దుస్థితి దాపురించిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. హరితహారం చెట్లపై వాటి సంరక్షణ బాధ్యతలు గ్రామీణాభివృద్ధి, అటవీ శాఖలతో పాటు గ్రామాల్లోని పంచాయతీలు, రైతులకు అప్పగించారు. సంరక్షణపై నిర్లక్ష్యం వహించే యంత్రాంగం, ప్రజాప్రతినిధులపై కూడా కఠిన చర్యలు తీసుకావాలని ఉన్నతాధికారులను స్థానిక ప్రజలు కోరుతున్నారు.



**పోరుమల్లలో జిల్లా వెటర్నరీ డాక్టర్ల సమావేశం**

**మేడిపల్లి ఏప్రిల్ 10 ప్రజా జ్యోతి:** మేడిపల్లి మండలం పోరుమల్ల గ్రామంలో శుక్రవారం పశువైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్ గారి ఆధ్వర్యంలో జిల్లా వెటర్నరీ డాక్టర్ల సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ ప్రకాష్ గారు మాట్లాడుతూ పోరుమల్లలో పశువుల సంఖ్య ఎక్కువగా ఉన్నందున వాటి సంరక్షణ, ఆరోగ్య పరిరక్షణ, పెంపుదల తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు. అలాగే పశువులకు తగిన వైద్యం, టీకాలు, పోషకాహారం అందించడం ద్వారా రైతులకు మంచి లాభాలు వస్తాయని పేర్కొన్నారు.ఈ సమావేశంలో AD డాక్టర్ నరేష్, AD శ్రీదేవి పాల్గొన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ వినోద్, గ్రామ సర్పంచ్ గుయ్య అంజన్న, ఉప సర్పంచ్ పెద్దిరెడ్డి, ప్రణయ్ రెడ్డి, పశువైద్యాధికారులు, వార్డు మెంబర్ సత్యం, భూమారెడ్డి, తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

# భీముని మల్లారెడ్డిపేటలో నూతన విద్యుత్ సబ్‌స్టేషన్ స్థల పరిశీలన

**గంభీరావుపేట ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి):** గంభీరావుపేట మండలం లోని భీముని మల్లారెడ్డిపేట గ్రామంలో నూతనంగా మంజూరైన విద్యుత్ ఉపకేంద్రం (సబ్‌స్టేషన్) నిర్మాణానికి అధికారులు శుక్రవారం రోజున సిరిసిల్ల డివిజనల్ ఇంజనీర్ (డి.ఈ) ఎన్. అంజయ్య నేతృత్వంలో ఏడీఈ శ్రీనివాస్, ఏఈ ఆనంద్, గంభీరావుపేట డైరెక్టర్ జి. నారాయణరావు, సర్పంచ్ మహేష్ మరియు ఉపసర్పంచ్ బాబు లు స్థల పరిశీలన చేశారు.ఈ సందర్భంగా డి.ఈ అంజయ్య మాట్లాడుతూ, రోజురోజుకూ పెరుగుతున్న విద్యుత్ లోడ్‌కు అనుగుణంగా, వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తును అందించడమే లక్ష్యంగా ఈ సబ్‌స్టేషన్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దీనివల్ల భీముని మల్లారెడ్డిపేటతో పాటు శ్రీ గాద, రామానుజపూర్ గ్రామాల్లో లోవోల్టేజ్ సమస్యలు తొలగిపోతాయని, నిరంతరాయ విఈద్యుత్ సరఫరా సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. ఎన్పీడీసీఎల్ ద్వారా మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆయన వివరించారు.

## పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా పట్టివేత

**3.20 క్వింటాళ్ల స్వాధీనం**



**కొడిమ్యాల,ఏప్రిల్ 10,(ప్రజాజ్యోతి):-** మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో అక్రమంగా రవాణా చేస్తున్న పిడిఎస్ బియ్యాన్ని ఆర్ఐ రాజారాం పట్టుకున్నారు. శ్రీనివాస్ అనే వ్యక్తి సుమారు 3.20 క్వింటాళ్ల బియ్యాన్ని కొనుగోలు చేసి ఆటోలో తరలిస్తుండగా పట్టుకొని,గ్రామస్తుల సమక్షంలో బియ్యాన్ని సీజ్ చేసి, రేషన్ షాప్ నంబర్-5 వద్ద భద్రపరిచినట్లు ఆర్ఐ తెలిపారు.

# శ్రీకృష్ణ యాదవ సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటు





**రాయికల్, ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి)::** రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామంలో శ్రీకృష్ణ యాదవ సంఘం నూతన కార్యవర్గ ఎన్నికలు జరిగాయి. ఇట్టి ఎన్నికల్లో సంఘం అధ్యక్షుడు గా అంగరేకుల రంజిత్ యాదవ్,ఉపాధ్యక్షుడు గా భూషణ వేణి శశిధర్ యాదవ్, కోశాధికారి గా నల్ల గంగారెడ్డి యాదవ్,కార్యదర్శులుగా అల్లిక మల్లయ్య,గుర్రపల్లి మల్లేష్, సలహాదారులుగా భూషణ వేణి శ్రీనివాస్ యాదవ్,నేతుల రాజేందర్ యాదవ్,కొక్కెర రాజేందర్ యాదవ్,మామిడి తిరుపతి,మామిడి గంగాధర్, భూషణ వేణి గంగరాజం, పంచతీ రంజిత్ ఎన్నికయ్యారు ఇట్టి కార్యక్రమంలో యాదవ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# గ్రామ పాలనలో వార్డు సభ్యులు భాగస్వామ్యం కావాలి...

**ముగిసిన వార్డు సభ్యుల శిక్షణ తరగతులు...**

**సర్టిఫికెట్లు అందజేసిన ఎంపీడీఓ రమాదేవి...**

**జగిత్యాల రూరల్, ఏప్రిల్ 10 (ప్రజాజ్యోతి):** జగిత్యాల రూరల్ మండలం పొలాస రైతు వేదికలో గత ఐదు రోజులుగా కొనసాగుతున్న వార్డు సభ్యుల శిక్షణ తరగతులు శుక్రవారంతో విజయవంతంగా ముగిశాయి. ముగింపు వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) రమాదేవి, శిక్షణ పూర్తి చేసుకున్న తాటిపల్లి మరియు మొరపల్లి గ్రామ పంచాయతీల వార్డు సభ్యులకు సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ రమాదేవి మాట్లాడుతూ.. ఐదు రోజుల పాటు శిక్షణలో నేర్చుకున్న అంశాలను వార్డు సభ్యులు తమ క్షేత్రస్థాయిలో అమలు చేయాలని కోరారు. గ్రామ అభివృద్ధిలో వార్డు సభ్యులు బాధ్యతాయుతమైన భాగస్వాములు కావాలని, అప్పుడే గ్రామాలు అభివృద్ధి పథంలో నడుస్తాయని అన్నారు.పంచాయతీ రాజ్ చట్టం, నిధుల వినియోగం, మరియు గ్రామ సభల నిర్వహణపై శిక్షణలో పూర్తి అవగాహన కల్పించారు. సర్టిఫికెట్లు అందుకున్న సభ్యులు తమ వార్డుల్లో పారిశుధ్యం, తాగునీరు మరియు విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.శిక్షణలో చురుగ్గా పాల్గొన్న సభ్యులను ఎంపీడీఓ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రవిబాబు, కార్యదర్శి ఉమెరా ,ఆయా గ్రామాల కార్యదర్శులు, మరియు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.





## సీసీ రోడ్డు పనులను పరిశీలించిన. మాజీ .ఎంపీపీ తో పాటు. సర్పంచ్.

**కాల్వ శ్రీరాంపూర్ ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి)**కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని .మీర్జంపేట గ్రామంలో .గౌడ కమ్యూనిటీ హాల్ నుండి. గ్రామపంచాయతీ వరకు చేపడుతున్న .సిసి రోడ్డు పనులను .మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ తో. పాటు సర్పంచి పో చాల శైలజ సదానందం తో కలిసి శుక్రవారం రోజున పరిశీలించారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు. గా జన వేణసదయ. మాజీ ఎంపీటీసీ మొగిలి సదానందం.పెగడపల్లి సర్పంచ్ అరెల్లి రమేష్. ఉయ్యాల చంద్రయ్య తదితరులు ఉన్నారు.

### మద్యం సేవించి, కారు నడిపి మహిళ

## మృతికి కారణమైన వ్యక్తికి జైలుశిక్ష

**చొప్పదండి, ఏప్రిల్ 10 ( ప్రజాజ్యోతి):** మద్యం సేవించి, కారు నడుపుతూ ఆటోను ఢీ కొట్టి ఒక మహిళ మృతి తో పాటు మరో నలుగురికి గాయాలకు కారణమైన నిందితుడికి కరీంనగర్ జిల్లా ప్రధాన న్యాయస్థానం ఆరేళ్ల జైలు శిక్ష, రు. 6500 జరిమానా విధించినట్లు ఎస్సై నరేష్ రెడ్డి తెలిపారు. ఫిబ్రవరి 18, 2021లో కరీంనగర్ మండలం వల్లంపాడ్ కు చెందిన వద్నాల నవీన్ కుమార్ మద్యం సేవించి నిర్లక్ష్యంగా కారు నడుపుతూ చొప్పదండిలో ఎదురుగా వస్తున్న ఆటోను ఢీ కొట్టాడు. దీంతో ఆటోలో ప్రయాణిస్తున్న వద్లూరి లక్ష్మి, మరో నలుగురికి తీవ్ర గాయాలు కాగా లక్ష్మి కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. మృతురాలి కుమారుడు వద్లూరు కుమారస్వామి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేశారు. కేసు సమర్థవంతంగా దర్యాప్తు చేసి నిందితుడికి శిక్ష పడటానికి కారణమైన పోలీస్ అధికారులను సి పి గౌస్ ఆలం, రూరల్ ఎసిపి విజయ్ కుమార్ అభినందించారు. అప్పటి సీఐ నాగేశ్వరరావు, ప్రస్తుత సీఐ ప్రదీప్ కుమార్, ప్రస్తుత ఎస్సై నరేష్ రెడ్డి, కోర్టు కానిస్టేబుల్ శ్రీధర్ లను అభినందించారు.

## న్యూ సిరి జగదాంబ షాపుపై చర్యలు తీసుకోవాలి..



**ప్రజా జ్యోతి ముస్తాబాద్**రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మేజర్ గ్రామం యతీ పరిధిలో అనుమతులు లేకుండా నడిపిస్తున్న న్యూ సిరి జగదాంబ షాపు పై చర్యలు తీసుకొనుట కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముస్తాబాద్ మండలం మరియు పట్టణ స్వర్ణకార సంఘ సభ్యులు ముస్తాబాద్ పట్టణంలో ఎలాంటి గ్రామపంచాయతీ అనుమతి లేకుండా నడుస్తున్న న్యూ సిరి జగదాంబ జువెలరీ షాప్ పై చర్యలు తీసుకోవాల్సిందిగా తెలిపారు, గతంలో కూడా ఇటు షాప్ పై చర్యలు తీసుకోవాల్సిందిగా గ్రామపంచాయతీ ఈఓకి మరియు ఎమ్మార్వో ఎంపీడీవో జిల్లా కలెక్టర్ ఎస్పీ కూడా ఫిర్యాదు చేయడం జరిగింది, అయినప్పటికీ ఇట్టి షాపు ఎలాంటి జిపి పర్మిషన్ కానీ ట్రేడ్ లైసెన్స్ గాని జిఎస్టి లైసెన్స్ గాని లేకుండా నిబంధనలను ఉల్లంఘించి నడిపిస్తున్నారు కావున వెంటనే ఇట్టి షాప్ పై చర్యలు తీసుకొని కులవృత్తినే నమ్ముకుని బ్రతుకుతున్న దాదాపు 100 కుటుంబాలకు పైగా ఉన్న స్వర్ణకార కుటుంబాల కు న్యాయం చేయగలరని విజ్ఞప్తి చేశారు..

# హోమియో వైద్యంతో సంపూర్ణ ఆరోగ్యం..

- త్రెస్విద హోమియో ఆస్పత్రిని ప్రారంభించిన కొండూరు రవీందర్ రావు
- డాక్టర్ అలేఖ్య అన్వేష్ లకు బంగారు భవిష్యత్తు..




**జమ్మికుంట, ఏప్రిల్ 10 (ప్రజాజ్యోతి) :** దీర్ఘకాలిక వ్యాధులకు సంపూర్ణ ఆరోగ్యం హోమియో వైద్యం తోనే సాధ్యమని రాబోయే రోజుల్లో ప్రతి ఒక్కరు హోమియో వైద్యంపై అవగాహన పెంచు కుంటారని నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ స్టేట్ కోఆపరేటివ్ బ్యాంక్స్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు అన్నారు. శుక్రవారం కరీంనగర్ డాక్టర్స్ స్ట్రీట్ లో త్రెస్విద హోమియో కేర్ ఆస్పత్రిని రవీందర్రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా కొండూరు మాట్లాడుతూ, పురాతన కాలంలో ఇంగ్లీష్ మందులు లభించని సమయంలో చాలా రోగాలను హోమియోపతి మందులతో జబ్బులను నయం చేసే వారిని రాబోయే రోజుల్లో కూడా మళ్లీ ఆయుర్వేద మందులతో దీర్ఘకాలిక రోగాలకు శాశ్వత పరిష్కారం చూపే విధంగా ఆయుర్వేద మందులు ఉపయోగపడతాయని ఆయన పేర్కొన్నారు. కరీంనగర్ పట్టణంలో డాక్టర్ పింగళి అన్వేష్, డాక్టర్ పింగళి అలేఖ్య అన్నా చెల్లెలు ఏర్పాటు చేసిన ఈ హోమియో ఆసుపత్రి ద్వారా విశిష్ట సేవలు అందించి మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకోవాలని అన్నారు. కరీంనగర్ కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగళి రమేష్ కుమార్తె కుమారుడైన అలేఖ్య అన్వేష్ లు ఆయుర్వేద వైద్యంపై పూర్తిస్థాయిలో నైపుణ్యం సాధించి పట్టణ ప్రజలకు సేవలు అందించడం లక్ష్యంగా ఈ ఆసుపత్రిని ఏర్పాటు చేయడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు.

**తక్కువ ఖర్చుతో ఎక్కువ మెరుగైన వైద్య సేవలు**

జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ రాజేశ్వరరావు గ్రామీణ ప్రాంతం నుండి పట్టుదలతో చదివి నేడు హోమియో డాక్టర్లుగా పట్టభద్రులై జిల్లా ప్రజలకు సేవ చేయడానికి హోమియో ఆస్పత్రిని ప్రారంభించిన పింగిలి అలేఖ్య అన్వేష్ లకు బంగారు భవిష్యత్తు ఉన్నదని జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు అన్నారు. ప్రస్తుతం ఇంగ్లీష్ మందుల కన్నా హోమియో వైద్యంపై ప్రజలు ఆసక్తి చూపుతున్నారని దీర్ఘకాలిక రోగాలకు శాశ్వత పరిష్కారం దొరకాలంటే హోమియో వైద్యంతో అనేక రోగాలకు పరిష్కారం లభిస్తుందని ఆయన తెలిపారు. ఇప్పుడిప్పుడే ప్రజలకు హోమియో వైద్యం పై అవగాహన పెరుగుతుందని భవిష్యత్తులో ఈ డాక్టర్లకు మంచి పేరు వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

**మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యం :**

కే డి సి సి బ్యాంక్ మాజీ వైస్ చైర్మన్ పింగళి రమేష్హోమియోపతి వైద్యం ద్వారా పేదలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ వారి సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా ఆసుపత్రిని ప్రారంభించడం జరిగిందని కేడీసీసీ బ్యాంకు మాజీ వైస్ చైర్మన్ పింగళి రమేష్ తెలిపారు. శుక్రవారం రమేష్ కుమారుడు కుమార్తె అలేఖ్య అన్వేష్ ల కోసం హోమియోపతి ఆసుపత్రిని ప్రారంభించడం జరిగిందని ఆయన తెలిపారు. 24 గంటల పాటు వైద్య సేవలు అందించడం జరుగుతుందని ఇంగ్లీష్ మందులతో నయం కానీ రోగాలను సైతం హోమియోపతి ద్వారా నయం చేసే అవకాశాలు ఉన్నాయని ప్రజలకు సేవ చేయడానికి ఇక్కడ ఆసుపత్రిని ప్రారంభించామని దీనిని పట్టణ ప్రజలతో పాటు జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మా పిల్లల బంగారు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఆస్పత్రి ప్రారంభోత్సవానికి వచ్చిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు మోహన్ రెడ్డి ముప్పాల రామచంద్ర రావు స్వామి రెడ్డి గోపాలరావు మాజీ జెడ్పిటిసి గూడేల్లి తిరుపతి టిఆర్ఎస్ నాయకులు రాయిశెట్టి శ్రీనివాస్ లత చుక్కా రంజిత్ తోట లక్ష్మణ్ వెంకట్ రెడ్డి బల్గూరి రాజేశ్వరరావు కార్మిక నాయకులు గుంటి సామ్రాజ్యం యూత్ నాయకులు జెకె అఖిల్ గౌడ్ జానీ ఆలేటి శ్రీరామ్ జోడు కుమారస్వామి కొడెం రాజు శీలం రాజు బిట్ల రాజేందర్ గర్రెపల్లి అరుణ్ కుమార్ రాకేష్ తోపాటు పలువురు హోమియోపతి వైద్యులు తదితరులు పాల్గొన్నారు.



### సైదాపూర్ రైతు వేదికలో ముగిసిన

## వార్డు సభ్యుల శిక్షణా కార్యక్రమం

**సైదాపూర్, ఏప్రిల్ 10,(ప్రజాజ్యోతి):**సైదాపూర్ మండలంలోని వివిధ గ్రామాల్లో నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులకు నిర్వహించిన రెండవ విడత శిక్షణా కార్యక్రమం ఈరోజుతో విజయవంతంగా ముగిసింది. ఈ నెల 6వ తేదీ నుండి 10వ తేదీ వరకు ఐదు రోజుల పాటు స్థానిక సైదాపూర్ రైతు వేదిక నందు ఈ శిక్షణ కొనసాగింది.ఈ శిక్షణలో ఆకునూర్, ఘనపూర్, రాయికల్ తండ, రాయికల్, బొమ్మకల్, అమ్మనగుర్తి, గుండ్లపల్లి, గోడిశాల, నల్లరామయ్యపల్లి, గుజ్జులపల్లి, రాములపల్లి, ఎల్లంపల్లి మరియు ఎలాబోతారం గ్రామాలకు చెందిన వార్డు సభ్యులు పాల్గొన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న వార్డు సభ్యులకు గౌరవ ఎం.పి.డి.ఓ చేతుల మీదుగా ధృవీకరణ పత్రాలను అందజేశారు.ఈ ముగింపు కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి యాదగిరి , మండల పంచాయతీ అధికారి బషీర్, మాస్టర్ ట్రైనర్లు మరియు ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు,ఎలాబోతారంహరీష్,ఆకునూర్ శ్రీనివాస్ రెడ్డి,ఘనపూర్ అహ్మద్, రాయికల్ తండ కొండల్ రెడ్డి, రాయికల్ కిరణ్, బొమ్మకల్ శ్రీకాంత్, అమ్మనగుర్తి స్వామి,గుండ్లపల్లి సందీప్, గోడిశాల రాజు, నల్లరామయ్యపల్లి సతీష్, గుజ్జులపల్లి శ్రీవిద్య, రాములపల్లి మనోహర్, ఎల్లంపల్లి వెంకన్న, పాల్గొన్నారు. గ్రామ పంచాయతీ పాలనపై అవగాహన, వార్డు సభ్యుల బాధ్యతలు, నిధుల వినియోగం మరియు గ్రామాభివృద్ధిలో వారి పాత్రపై ఈ ఐదు రోజులు సమగ్రమైన శిక్షణ అందించారు. ఎం.పి.డి.ఓ యాదగిరి మాట్లాడుతూ, శిక్షణలో నేర్చుకున్న అంశాలను వార్డు సభ్యులు తమ గ్రామాల్లో క్షేత్రస్థాయిలో అమలు చేస్తూ గ్రామాల అభివృద్ధికి సహకరించాలని కోరారు.

## వీణవంకలో విద్యుత్ నిలిపివేత – వినియోగదారులకు ముందస్తు సమాచారం

**వీణవంక, ఏప్రిల్ 10 (ప్రజాజ్యోతి )**వీణవంక మరియు పోతిరెడ్డిపల్లి సబ్ స్టేషన్ల పరిధిలో ప్రతి నెల నిర్వహించే విద్యుత్ మరమ్మతుల నేపథ్యంలో ఏప్రిల్ 11 (రెండవ శనివారం) రోజు సాయంత్రం 04:00 గంటల నుండి 05:30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ టీజీఎన్ పీడీసీఎల్ అధికారులు తెలిపారు.ఈ నిలిపివేత వీణవంక, నర్సింగాపూర్, లక్ష్మక్కపల్లి, రెడ్డిపల్లి, బ్రాహ్మణపల్లి, శ్రీరాములపేట, కొత్తపల్లి, అచ్చంపల్లి, కొండపాక, హిమ్మత్‌నగర్, పోతిరెడ్డిపల్లి గ్రామాలలో అమలులో ఉంటుందని పేర్కొన్నారు. కావున ఆయా గ్రామాల విద్యుత్ వినియోగదారులు, రైతులు సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

## వివాహితపై అత్యాచారం నిందితుడు అరెస్ట్

**కరీంనగర్ క్రైం, ఏప్రిల్ 10:** వివాహితపై అత్యాచారం చేసి బెదిరింపులకు పాల్పడిన అక్షయ్ కుమార్ (34)ను పోలీసులు అరెస్ట్ చేశారు. సీఐ నిరంజన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం బాధితురాలు భర్తతో విభేదాల కారణంగా ఒంటరిగా నివసిస్తుండగా పరిచయాన్ని ఆసరాగా చేసుకున్న నిందితుడు దగ్గరవ్వడానికి ప్రయత్నించాడు. ఆమె తిరస్కరించడంతో మద్యం మత్తులో ఇంటికి వెళ్లి బలవంతంగా అత్యాచారం చేశాడు.తర్వాత ఫోటోలు ఉన్నాయని బెదిరిస్తూ పలుమార్లు లైంగిక దాడులకు పాల్పడినట్లు వెల్లడైంది. భయపడిన బాధితురాలు కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చి పోలీసులకు ఫిర్యాదు చేసింది.కేసు నమోదు చేసిన పోలీసులు శుక్రవారం తీగలగుట్టపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో నిందితుడిని అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

## ఎల్లారెడ్డిపేట ఇన్చార్జ్ ఎంపీ ఓగా సుధాకర్.

**ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 10 ప్రజా జ్యోతి** ఎల్లారెడ్డిపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీ ఓ జోగం రాజు ఆరోగ్య సమస్యలపై సెలవు తీసుకున్నారని గంభరావుపేట ఎంపీ ఓ సుధాకర్ శుక్రవారం ఇంచార్జ్ గా బాధ్యతలు చేపట్టారు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు

# రోడ్లపై ధాన్యం ఆరబెట్టడం ప్రమాదకరం వాహనదారుల ప్రాణాలకు ముప్పు

### జమ్మికుంట రూరల్ సీఐ లక్ష్మీనారాయణ



**వీణవంక, ఏప్రిల్ 10 (ప్రజాజ్యోతి)** వీణవంక మండలంలోని వాల్బపూర్, నర్సింగాపూర్ గ్రామాల్లో రహదారులపై ధాన్యం ఆరబెట్టడం ప్రమాదాలకు దారి తీస్తోందని పోలీసులు హెచ్చరించారు. ఈ నేపథ్యంలో శుక్రవారం రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించి కౌన్సిలింగ్ ఇచ్చారు.ఈ సందర్భంగా జమ్మికుంట రూరల్ సీఐ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ... రోడ్లపై ధాన్యం ఆరబెట్టడం వల్ల ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలుగుతోందని, వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే అవకాశాలు పెరుగుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా వేగంగా వచ్చే వాహనాలు ధాన్యం మీద జారిపడి ప్రమాదాలు జరిగే ప్రమాదం ఉందని పేర్కొన్నారు.మొదటి విడతగా రైతులకు అవగాహన కల్పించి సూచనలు ఇచ్చామని, ఇకపై రోడ్లపై ధాన్యం ఆరబెట్టవద్దని స్పష్టం చేశారు. ప్రత్యామ్నాయ ప్రదేశాల్లో ధాన్యం ఆరబెట్టాలని సూచించారు.సూచనలు పట్టించుకోకుండా రహదారులపైనే ధాన్యం ఆరబెడితే నోటీసులు జారీ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గతంలో ఇలాంటి కారణాల వల్ల అనేక ప్రమాదాలు చోటుచేసుకున్నాయని గుర్తుచేశారు. ఒక రైతు నిర్లక్ష్యం వల్ల ఒక కుటుంబం రోడ్డున పడే పరిస్థితి రాకూడదని, ప్రజల ప్రాణ భద్రత కోసం రైతులు సహకరించాలని, ప్రమాదాల నివారణలో భాగస్వాములు కావాలని కోరారు.



## వేములవాడభీమేశ్వర ఆలయంలో హీరో సాయి ధరంతేజ్.

**వేములవాడ ఏప్రిల్ 10వ తేదీ ప్రజా జ్యోతి** వేములవాడ పట్టణంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ నికి అనుబంధ దేవాలయమైన భీమేశ్వర స్వామి వారిని శుక్రవారం రోజున రోజున మెగా హీరో సాయిధరమ్ తేజ్ దర్శించుకునేందుకు ఆలయానికి వచ్చారు దీంతో ఆలయ సంప్రదాయాల ప్రకారం అర్చకులు ఘన స్వాగతం పలికారు సాయిధరమ్ తేజ్ స్వామి వారిని ప్రత్యేక పూజలు చేశారు కోడి ముక్కు చెల్లించు కున్నారు స్వామి వారి దర్శనము చేసుకున్న అనంతరం కళ్యాణ మండపంలో వేదంపండితులు అర్చకులు ఆశీర్వాదం ఇచ్చారు సాయిధర్మ తేజ్ వెంట రాష్ట్రము న్నురుకాపు అధ్యక్షుడు కొండ దే వయ్య మరియు మాజీ ఆలయ ధర్మకర్తల మండలి సభ్యుడు దు రిశెట్టి అరుణ్ తేజచారి చిరంజీవి పవన్ కళ్యాణ్ సాయి ధరమ్ తే జ్ అభిమానులు ఆయన వెంట పాలుగోన్నారు

## అక్రమ ఇసుక రవాణా –ట్రాక్టర్ సీజ్

**వీణవంక, ఏప్రిల్ 10 (ప్రజాజ్యోతి):** వీణవంక మండలంలోని చల్లూరు గ్రామంలో సరైన పత్రాలు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను పోలీసులు పట్టుకుని సీజ్ చేశారు. శుక్రవారం ఉదయం సుమారు 6:00 గంటల సమయంలో చల్లూరు గ్రామ బస్ స్టాండ్ వద్ద తనిఖీలు నిర్వహించిన పోలీసులు అనుమానాస్పదంగా వెళ్తున్న ట్రాక్టర్‌ను ఆపి పరిశీలించారు.పరిశీలనలో ట్రాక్టర్ ద్వారా ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా ఇసుక రవాణా జరుగుతున్నట్లు గుర్తించారు. ఈ ఘటనలో ట్రాక్టర్ డ్రైవర్‌గా నల్లవెల్లి శ్రావణ్ (37), తండ్రి సదయ్య, వృత్తి కుమ్మరి, చల్లూరు గ్రామ నివాసి అని తెలిపారు. అలాగే వాహన యజమాని నల్లవెల్లి సదయ్య (59), తండ్రి రాజయ్యగా గుర్తించారు.ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి ట్రాక్టర్ (ఇంజిన్ నం. టీఎస్ 02 యుసి 8048, ట్రాలీ నం. టీఎస్ 02 యుసి 8049)ను సీజ్ చేసినట్లు వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి తెలిపారు.

## చామనపల్లిలో ఉచిత వైద్య శిబిరం

**150 మందికి వైద్య పరీక్షలు నిర్వహించిన డాక్టర్లు.**



**ధర్మారం,ఏప్రిల్ 10(ప్రజా జ్యోతి న్యూస్):** కరీంనగర్ మెడికల్ ఆసుపత్రి ఆధ్వర్యంలో శుక్రవారం ధర్మారం మండలం చామనపల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఆసుపత్రి జనరల్ ఫిజీషియన్ డాక్టర్ లోకేష్ బీరకాయల ఆధ్వర్యంలో వైద్య బృందం 150 మందికి పైన పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు, కార్పొరేట్ హాస్పిటల్ లో సైతం ప్రభుత్వ ఆరోగ్య శ్రీ, ఆరోగ్య భద్రత,ఈఎస్ హెచ్, ఇన్సూరెన్స్ వంటి నగదు రహిత సేవలు అందుబాటులో ఉన్నట్లుగా తెలిపారు.ఉచిత వైద్య సేవలు అందించిన మెడికల్ హాస్పిటల్ సిబ్బందికి గ్రామ సర్పంచి వేల్పుల రేవతి నాగరాజు అభినందనలు తెలియజేశారు.ఈ శిబిరంలో మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్,మనోజ్,అజయ్, రఘు,వార్డు మెంబర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లాకాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగాపిల్లికనకయ్య



**వేములవాడ ఏప్రిల్ 10 ప్రజా జ్యోతి** వేములవాడ అర్బన్ మండలం నుండి గ్రామ శాఖ మండల శాఖ అధ్యక్షుడు గా నిబద్ధత తో పని చేసి గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ఎదిగిన పిల్లి కనక య్య కాంగ్రెస్పార్టీ బలోపేతం కొర కు చాలాసార్లు ధర్నాలు రాస్తారో కోలు చేశారు కాంగ్రెస్ పార్టీ రాజ న్న సిరిసిల్ల జిల్లా కమిటీని వేశారు అందులో నిజమైన కార్యకర్తలకు చాలా కాలంగా పార్టీని అంటిపె ట్టుకొని ఉన్నవారికి పదవులు ఇచ్చారని అనుకుంటున్నారు సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు సంగీ తం శ్రీనివాస్ బొమ్మ మహేష్‌కుమార్ గౌడ్ కలిపి పని చేసిన కార్యకర్తలకు 45 మందికి వివిధ పదవులు ఇచ్చారు పిల్లి కనకయ్య జిల్లాకాంగ్రెస్ కమిటీ ఉపా ధ్యక్షులుగా నియమిస్తూ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ బాధ్యతలు అప్పగించారు తన సేవలు గుర్తిం చి నాయకత్వం ఇచ్చిన పెద్దలం దరికీ కృతజ్ఞతలు పిల్లి కనకయ్య తెలిపారు పిల్లి కనకయ్యకు ఉపా ధ్యక్షులు రావడం వేములవాడ అర్బన్ మండలంలో

## హాత్మా జ్యోతిబా పూలే జయంతి ని విజయవంతం చేద్దాం కొండ. దేవయ్య బీసీ సాధికారత అధ్యక్షుడు



**వేములవాడ,ఏప్రిల్,10:ప్రజా జ్యోతి.** మహాత్మా జ్యోతిబా పూలే 200 వ జయంతి ఏప్రిల్ 11న శనివా రం ఉ!!10.00 గంటలకు వేము లవాడ బీసీ సాధికారిత సంఘం కార్యాలయంలోజరుగును బీసీ సాధికారిత సంఘం ఆధ్వ ర్యంలో ఏప్రిల్ 11 న మహాత్మా జ్యోతిబా పూలే 200 జయంతిని రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా జరు పాలని బీసీ సంఘాలకు పిలుపు నియోజకవర్గాల పునర్విభజన చ ట్ట సభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బుధవారం కేంద్ర కేబినెట్ నిర్ణయాన్ని స్వాగతి స్తున్నాము హర్షిస్తున్నాము అని అన్నారు చట్ట సభల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాకే నియోజకవర్గాల పున ర్విభజన బిల్లును పార్లమెంట్లో ఆ మోదించాలని విజ్ఞప్తిచేశారు చట్ట సభల్లో 33 శాతం మహిళా రిజర్వేషన్లలో బీసీ మహిళలకు 16 న్నర శాతం సబ్ కోటా కల్పిం చాకే మహిళా బిల్లు ఆమోదించా లని విజ్ఞప్తిచేశారు ఏప్రిల్ 11 న మహాత్మా జ్యోతిబా పూలే200వజయంతిసందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో,నియోజకవర్గాల్లో,పట్టణాల్లో,డివిజన్లలో,మండలాల్లో,గ్రామాల్లో ఘనంగా బీసీ సాధికారి త సంఘం ఆధ్వ ర్యంలోజయంతి వేడుకలు ఘనంగా నిర్వహించా లని,వేములవాడ బీసీ సాధికారితసంఘంఉత్తరతెలంగాణజిల్లాల కార్యాలయంలోజరుగుజ్యోతిబాపూలే జ యంతి వేడుకల్లో సైతం పెద్ద ఎత్తున బీసీ సోదర, సోదరీ మణులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కొండ దేవయ్య పటేల్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు, పొలాస నరేందర్ ఉత్తర తెలంగాణ జిల్లాల బీసీసాధికారితసంఘం ఇంచార్జీ లు పిలుపునిచ్చారు.ఏప్రిల్ 11 న మహాత్మా జ్యోతిబా పులే 200 వ జయంతి అనంతరం సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని బీసీ హక్కుల పట్ల, ఆత్మ గౌరవంపట్ల,సంక్షేమంపట్లరాష్ట్ర ,కేంద్ర ప్రభుత్వాలు చిత్త శుద్ధి చూ పాలని ప్రభుత్వాలను కోరుతూ తీర్మాణించాలని, ముఖ్యంగా ఈ నెల 8 న బుధవారం రోజున ప్రధా ని నరేంద్ర మోదీ అధ్యక్షతన స మావేశమైన కేంద్ర మంత్రి వర్గం లో తీసుకున్న పలు కీలకమైన ని ర్ణయాలపై చర్చించాలని రాష్ట్ర బీ సీ నేతలు కొండ దేవయ్య పటేల్, పొలాస నరేందర్ కోరారు.

## అంగన్వాడీలో యూనిఫాంలు పంపిణీ చేసిన రంగరావుపల్లి సర్పంచ్*



**గంగాధర ఏప్రిల్ 10:(ప్రజా జ్యోతి):** అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నపిల్లలు, గర్భిణులు, బాలింతలకు ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని గంగాధర మండలం రంగరావుపల్లి గ్రామ సర్పంచ్ దాసరి శంకరయ్య కోరారు. శుక్రవారం స్థానిక అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు పౌష్టికాహారంతో పాటు యూనిఫాంలను పంపిణీ చేశారు. ఉపసర్పంచ్ ద్యవ బహదూర్ రెడ్డి, వార్డుసభ్యులు, పంచాయతీ కార్యదర్శి మౌనిక, పాల్గొన్నారు.



## ఉపాధి హామీ పనులను ప్రారంబించిన

### రంగరావుపల్లి సర్పంచ్ దాసరి శంకరయ్య

**గంగాధర ఏప్రిల్ 10:(ప్రజా జ్యోతి):** గంగాధర మండలం రంగారావుపల్లి గ్రామంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నీటి సంరక్షణ గుంతల (వాటర్ హార్వెస్టింగ్ పాండ్స్) నిర్మాణానికి శుక్రవారం శ్రీకారం చుట్టారు. సర్పంచ్ దాసరి శంకరయ్య కొబ్బరికాయ కొట్టి ఈ పనులను అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జేఈ సత్యప్రకాశ్, పంచాయతీ కార్యదర్శి గొడిశాల మౌనిక, ఉపసర్పంచ్ ద్యవ బహదుర్ రెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.

# నాణ్యమైన వైద్యం అందించడమే ప్రభుత్వ ధ్యేయం

- రాష్ట్ర సంక్షేమ శాఖాల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్
- ఆరోగ్యం అనేది మానవునికి అత్యంత గొప్పది
- నందిమేడారంలో 30 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి



**ధర్మారం,ఏప్రిల్10(ప్రజా జ్యోతి న్యూస్):**పేద ప్రజలకు మెరుగైన,నాణ్యమైన వైద్య సేవలను చేరువ చేయడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.శుక్రవారం ధర్మారం మండలం నందిమేడారం గ్రామంలో 575 లక్షలతో నూతనంగా నిర్మించిన సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షతో కలిసి రిబ్బన్ కత్తిరించి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ...ఆరోగ్యం అనేది మానవునికి అత్యంత ప్రాముఖ్యమైందని ,గ్రామీణ ప్రాంత ప్రజలు వైద్యం కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లకుండా,వారి ఇంటి వద్దనే కార్పొరేట్ స్థాయి వైద్యం అందించాలనే సంకల్పంతో ఈ ఆరోగ్య కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకు వచ్చామని తెలిపారు.నంది మేడారం సామాజిక ఆరోగ్య కేంద్రం ప్రారంభించడానికి ముందు తాను ఎన్నోసార్లు వైద్య ఆరోగ్యశాఖ మంత్రిని కలిసి ఆసుపత్రికి సంబంధించిన పరికరాలు,నిధులు, వైద్య సిబ్బంది గురించి ప్రతిపాదనలు అందించిన వెంటనే ఆరోగ్య శాఖ మంత్రి నిధులు మంజూరు చేశారని మంత్రి తెలిపారు.సామాజిక ఆరోగ్య కేంద్రానికి సంబంధించి ఎప్పటికప్పుడు పరిశుభ్రత ,నాణ్యమైన వైద్యం అందేలా జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకోవాలని,ధర్మారం మండలానికి అభివృద్ధి కార్యక్రమాల కోసం అవసరమైన ప్రతిపాదనలు అందించాలని,నిధులు మంజూరు విషయంలో ప్రభుత్వా దృష్టికి తీసుకువెళ్తానని మంత్రి అన్నారు.నందిమేడారం పరిసర ప్రాంత ప్రజలకు ఈ ఆరోగ్య కేంద్రం ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని,ఆసుపత్రి భవన నిర్మాణం కొరకు స్థలాన్ని ఉచితంగా ఇచ్చిన స్థలదాత కీర్తిశేషులు మురళీధర్ రావుకు వారి కుటుంబ సభ్యులకు,భవన నిర్మాణం కొరకు పనిచేసిన అధికారులకు,ఇంజనీర్లకు మంత్రి ప్రత్యేక అభినందనలు తెలిపారు.ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లి ఆర్థికంగా ఇబ్బంది పడకుండా, ప్రభుత్వం కల్పిస్తున్న ఈ ఉచిత వైద్య సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సూచించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ... ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యాధునిక వైద్య పరికరాలు,సరిపడా మందులు అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకుంటున్నామని,ప్రజలకు మెరుగైన వైద్యం అందించడంలో రాజీ పడబోమని ,నందిమేడారం సామాజిక ఆరోగ్య కేంద్రంలో నిరంతరం వైద్యులు,సిబ్బంది అందుబాటులో ఉండి ప్రజలకు సేవలు అందించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రూపుల నాయక్,వైస్ చైర్మన్ లింగయ్య,సర్పంచ్ వీర్ పాల్,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్. ప్రమోద్ కుమార్,జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్. శ్రీధర్,ఆసుపత్రి సిబ్బంది స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



## చలివెంద్రాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్

**చొప్పదండి, ఏప్రిల్ 10 (ప్రజాజ్యోతి):**
చొప్పదండి పట్టణంలొ ప్రతి శుక్రవారం రోజున జరిగే కూరగాయల వారసంతలో శుక్రవారం దారుల్ ఖైర్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివెంద్రాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్, పెరుమాండ్ల మానస గంగయ్య ప్రారంభించారు. వారసంతకు వచ్చే మండల, పట్టణ పరిసర ప్రాంత ప్రజల దాహర్తి తీర్చేందుకు సొసైటీ ఆధ్వర్యంలో ప్రతి శుక్రవారం చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్ మాట్లాడుతూ దారుల్ ఖైర్ సొసైటీ సభ్యులు చలివేంద్రాన్ని గత 8 సంవత్సరాల నుండి ఏర్పాటు చేసి వారసంతకు వచ్చే ప్రజలకు, ఇక్కడ కూరగాయలు అమ్ముకునే వ్యాపారులకు చల్లని మినరల్ వాటర్ ద్వారా వారి దాహర్తి తీర్చడం అభినందనీయమని అన్నారు. గత 8 సంవత్సరాలుగా ఎన్నో కార్యక్రమాలని కుల మతాలకు అతీతంగా సేవ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ, ఐక్యతను ఛాటి చెపుతూ అందరికి ఆదర్శంగా నిలుస్తూ సోదర భావాన్ని చాటుతున్న ముస్లిం సంఘం సభ్యులు దేశానికే గర్వకారణం అని ప్రశాంసించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కోట్టే సునిత అశోక్, చిల్ల అర్చన శ్రవణ్, గుర్రం సుజిత్ రేడ్డి, కోత్త సుమలత గంగరేడ్డి, పిట్టల వెంకటేష్, ముద్దం రాజేశ్వరి తిరుపతి, జిట్టా మంగ కూమార్, సింహాచలం ప్రభాకర చార్యులు, ముస్లిం మైనారిటీ మండల, పట్టణ అధ్యక్షుడు జహిరొద్దిన్, జామే మస్జీద్ అధ్యక్షుడు అబిద్ అలీ, మాజీ కో ఆప్షన్ ఖాజా, డాక్టర్ ఖుద్దుస్, అహ్మద్ బిన్ సులేమాన్, అంజాద్ ఖాన్, నాజిబ్ అహ్మద్, ఇంజనీర్ షకీల్, జామలుద్దీన్, మతినుద్దీన్, అసిఫ్ అలీ, గౌసొద్దీన్ , అహ్మద్, సాజిద్, ఆసిఫ్, ముస్లిం యువకులు పాల్గొన్నారు.

సాంఘిక సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలలో


## ఇంటర్మీడియట్ ప్రవేశాలు –

**ముస్తాబాద్, ఏప్రిల్ 10( ప్రజా జ్యోతి ):**తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల ( టి జి ఎస్ డబ్ల్యు ఆర్ ఎస్ ), ముస్తాబాద్ ప్రిన్సిపాల్ ఎం . ఉదయ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు , 202627 విద్యా సంవత్సరానికి గాను సాంఘిక సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలలు, రెగ్యులర్ జూనియర్ కళాశాలలు, వృత్తి విద్య మరియు సైనిక కళాశాలలో మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ ప్రవేశాల కోసం అర్హులైన అభ్యర్థుల నుంచి ఆన్లైన్ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. దరఖాస్తుల చివరి తేదీ: 25042026ప్రవేశ పరీక్ష తేదీ: 13052026 (బుధవారం)పరీక్ష సమయం: ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు202526 విద్యా సంవత్సరంలో ICSE / CBSE / SSC బోర్డుల ద్వారా 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. ప్రాస్పెక్టస్ మరియు పూర్తి వివరాల కోసం: http://rjcet.telangana.gov.inఅభ్యర్థులు మరిన్ని వివరాల కోసం సమీపంలోని టి జి ఎస్ డబ్ల్యు ఆర్ ఎస్ జూనియర్ కళాశాలలను సంప్రదించవచ్చును

## తెలంగాణ మోడల్ స్కూల్స్ అడ్మిషన్ టెస్ట్ – 19 ఏప్రిల్ 2026

**ముస్తాబాద్, ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి):** తెలంగాణ మోడల్ స్కూల్స్‌లో 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి VI నుండి X తరగతుల ప్రవేశ పరీక్షను 19 ఏప్రిల్ 2026 (ఆదివారం) నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ పరీక్షలో VI తరగతికి ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు, VII నుండి X తరగతులకు మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు పరీక్షలు జరుగనున్నాయి. అడ్మిషన్ టెస్ట్ హాల్ టిక్కెట్లను 10 ఏప్రిల్ 2026 నుండి అధికారిక వెబ్‌సైట్ telanganams.cgg.gov.in ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసిన విద్యార్థులందరూ ముస్తాబాద్ మండలం నామపూర్‌లోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో హాల్ టికెట్ చూపించి పరీక్షకు హాజరు కావలెను. పరీక్ష విధానంలో భాగంగా మొత్తం 100 ప్రశ్నలు ఉంటాయి, ఇవి ఆబ్జెక్టివ్ రకంగా ఉంటాయి మరియు సమాధానాలను OMR షీట్‌లపై గుర్తించాలి. పరీక్షా హాల్‌లోకి హాల్ టికెట్, పరీక్ష ప్యాడ్, బాల్ పెన్నులు, వాటర్ బాటిల్ మాత్రమే అనుమతించబడతాయి; ఇవి మినహా ఇతర మెటీరియల్‌ను తీసుకురావడం అనుమతించబడదు.

## హోమియోపతి దినోత్సవం



**వేములవాడ ఏప్రిల్ 10 ప్రజా జ్యోతి** :హోమియోపతి వైద్య విధాన పితామహుడు శామ్యూల్ హా నిమన్ జర్మన్కు చెందిన వైద్యు డు ఇతను ఎండి జనరల్ ఫిజీషి యన్ అలోపతి వైద్యం చేయువాడు ఇతని కుమారునికి ఒకరోజు జ్వరం రావడం వల్ల కొడుకు ఇం జక్షన్ చేయడం ఇష్టంలేకవేరే వైద్య విధానం కనుక్కోవాలి అనే ఆలో చనతో (సిమీలియా సిమిలిబన్) క్యురెంటు సారూప్యతతో వ్యాధి నివారణ అనే సూత్రం పై ఈ శాస్త్రీ య వైద్య విధానాన్ని రూపొందిం చారు హనీమన్ ఆర్గానన్ ఆఫ్ మెడి సన్ అనే పుస్తకంలో హోమియోపతి సూత్రాలను వివరించారు 1755 ఏప్రిల్ 10 ఏప్రిల్ 10 రోజు న తెల్లవారుజామున జన్మించారు ఆయన వైద్య వృత్తిని విడిచిపెట్టి అనువాద వృత్తిని స్వీకరించారు తన జీవిత కాలంలో ఆయన వివి ధ శాస్త్రీయ అంశాలపై 1116 గ్రం థాలను మరియు సుమారు హోమియోకు సంబంధించిన 120 కరపత్రాలను ప్రచురించారు హోమియో గ్రంథాలను రాసి ప్ర పంచానికి ఎనలేని మేలు చేశారు అతన్ని చేసిన సేవలకు గాను ఏ ప్రిల్ 10 రోజును హోమియోపతి దినోత్సవంజరుపుకుంటున్నాము 1843 జూన్ 2వ తేదీన ఆదివా రం 89 సంవత్సరల వయసులో మరణించారు ఆయన కీర్తి ప్రతిష్ట లు సేవలు ఏనాటికి మర్చిపోలే ము ఇప్పటికీ దీర్ఘకాలిక వ్యాధు లకు అల్లోపతి వైద్యంలో లేని రో గాల కు నయం చేసే అటువంటి మందులు హోమియోపతిలో కల వు ఆయన కనిపెట్టినటువంటి హోమియోపతి వైద్యం ప్రపంచం నలుమూలల అందరికీ ఉపయో గపడుతుంది అందుకే మనంద రం హనీమన్ హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేద్దాం ని వాళులు అర్పిద్దాం

## అంగన్వాడీ కేంద్రాల్లో ఏ ఎల్ ఎం ఎస్ సి సమావేశాలు





**చొప్పదండి, ఏప్రిల్ 10 ( ప్రజా జ్యోతి):** చొప్పదండి మండల కేంద్రంలోని రాంనగర్, నెంబర్ 8 అంగన్వాడి కేంద్రాలలో శుక్రవారం ఏ ఎల్ ఎం ఎస్ సి సమావేశాలు వేరు వేరుగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు సరైన పౌష్టికాహారం తీసుకొని ఆరోగ్యంగా ఉండాలన్నారు. పోషణ లోపం గుర్తించి తల్లులు పిల్లలకు బాలామృతం అందించాలని సూచించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు, అంగన్వాడీ టీచర్లు వీరబత్తిని మల్లీశ్వరి, గుండేటి లావణ్య, గర్భిణీలు, బాలింతలు, లావణ్య ,కోమల తదితరులు పాల్గొన్నారు.

## రాచపల్లిలో దేవాలయాలకు విద్యుత్ సౌకర్యాల కోసం వినతి



**ఇల్లందకుంట ఏప్రిల్ 10(ప్రజాజ్యోతి):**ఇల్లందకుంట మండలం రాచపల్లి గ్రామంలో దేవాలయాలకు మెరుగైన విద్యుత్ సౌకర్యాల కల్పన కోసం గ్రామ సర్పంచ్ బూస అశోక్ యాదవ్ కీలక చర్యలు చేపట్టారు. ఈరోజు ఆయన ఇల్లందకుంట విద్యుత్ శాఖ ఏఈ కలిసి వినతి పత్రం సమర్పించారు.
గ్రామంలోని ప్రముఖ దేవాలయాలైన శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయం, శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయం, శ్రీ గట్టు మల్లికార్జున స్వామి దేవాలయం మరియు పోచమ్మ తల్లి దేవాలయాలకు ప్రత్యేకంగా నాలుగు విద్యుత్ మీటర్లు మంజూరు చేయడంతో పాటు అవసరమైన కరెంట్ స్తంభాలు మరియు ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయాలని కోరారు.వినతి పత్రంపై స్పందించిన విద్యుత్ శాఖ ఏఈ సమస్యను సానుకూలంగా పరిగణిస్తూ, త్వరితగతిన అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.గ్రామ ప్రజలు ఈ చర్యను అభినందిస్తూ, దేవాలయాల్లో భక్తులకు మరింత సౌకర్యం కలగనుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

### మంచినీటికై దోశలగూడెం కాలనీవాసులు రోడ్డుపై

# బైఠాయించి ధర్నా రాస్తారోకో



**గంభీరావుపేట ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి):** గంభీరావుపేట మండల కేంద్రంలో జాతీయ మాలల ఐక్యవేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం రోజున కామారెడ్డి సిద్దిపేట ప్రధాన రహదారిపై దోసల గూడెం కాలనీలో వారం రోజుల నుండి నీళ్లు రాకపోవడంతో వెయ్యి మంది కలిగిన జనాభా ఉన్నందున నీళ్ల కోసం ధర్నా రాస్తారోక చేయడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి దోసల చంద్రంమాట్లాడుతూ, గత ప్రభుత్వంలో కేటీఆర్ 10 సంవత్సరాల పాలనలో దోసల గూడెంకు ఒక్క నీటి సుక్క కూడా ఇవ్వలేని పరిస్థితి ఇప్పుడు ఉన్నటువంటి సర్పంచ్ మల్లు గారి పద్మ మాలలను చిన్నచూపు చూస్తున్నారని చెప్పడం జరిగింది

దోసల చంద్రం బి ఆర్ఎస్ ప్రభుత్వం లో దళితులను చిన్నచూపు చూస్తూ కనీసం మంచినీళ్లకు కూడా నోచుకోలేని పరిస్థితి ఉన్నదంటే కేటీఆర్ నియోజకవర్గంలోని దోసల గూడెం కాలనీలో నీళ్లు రాకపోవడాన్ని జాతీయ మాల ఐక్యవేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం కేటీఆర్ ను డిమాండ్ చేశారు. ఇప్పుడు ఉన్నటువంటి సర్పంచ్ గెలిచినప్పటి నుండి దోసల గూడెం ఏరియాలో ఒక్కసారి కూడా నీళ్ల సమస్య గురించి పట్టించుకోలేదు వార్డు మెంబర్లు గెలవకముందు నీళ్ల సమస్య లేదు గెలిచిన వెంటనే నీళ్ల సమస్య ఎదురు కావడం జరిగింది నీళ్లు ఉన్న దగ్గర బోర్లు వేయడం జరిగింది లేని ఏరియాలో బోర్లు వేయలేరు వార్డు మెంబర్ల సమస్య ఏమిటంటే కొత్తగా ఇందిరమ్మ ఇల్లు కట్టుకుంటున్నారు అందుకే నీళ్లు వస్తలేవు అని చెప్తున్నారు తప్ప వార్డ్ మెంబర్లు లేనప్పుడు కూడా ఇందిరమ్మ ఇళ్ల కన్స్ట్రక్షన్స్ నడిచిన అప్పుడు ఎటువంటి సమస్య లేదు,

ఇప్పుడు మాత్రం వార్డ్ నెంబర్ నీళ్ల ఎవరైతే మంచిగ పనిచేస్తారో వారిని తీసివేసి ఇష్టం వచ్చిన వారిని పెట్టడం జరుగుతుంది నీళ్లు లేనప్పుడు మొన్న వేసిన బోర్ల నుండి నీళ్లు సరఫరా చేయించాలి ఎస్సీ లోకేషన్ ట్యాంకి మున్నూరు కాపు ఏరియాలో వేయడం జరిగింది అక్కడ నీళ్లు ఉన్నాయి కానీ వార్డు మెంబరు అక్కడే బోరు వేయడం జరిగింది నీళ్ల సమస్య ఉన్న దగ్గర బోర్ వేయలేదు జిల్లా కలెక్టర్ స్పందించి దోసల గూడెం ను దత్తత తీసుకొని మా యొక్క దాహార్తిని తీర్చాలని జిల్లా కలెక్టర్ గారిని కోరడం జరుగుతుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి మద్దెల రాజనర్స్ , పిట్ల రఘు, కూడలి ప్రవీణ్ కుమార్, నాయకులు టేకుమల చక్రధర్, జీడి వంశీ బంటు, కిషన్ ,జీడి అనంత రాములు శివాజీ మహిళా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.




### శ్రీ చైతన్య ఇంజనీరింగ్

## కళాశాలలో ప్రెషర్స్ పార్టీలు

**తిమ్మాపూర్ ఏప్రిల్ 10 (ప్రజాజ్యోతి )**కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో సివిల్ డిపార్ట్మెంట్ పరిచయ టూకే 26 మరియు సి ఎస్ డి డిపార్ట్మెంట్ కొమెంజో టూకే 26 నూతనంగా కళాశాలలో చేరిన విద్యార్థుల ప్రఫెషర్స్ పార్టీని శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు ఇట్టి సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు క్రమం తప్పకుండా కళాశాలకు రావాలని వృత్తిపట్ల సమగ్ర విజ్ఞాన కలిగి ఉండాలని విద్యార్థుల ను కోరారు. అటు తరువాత కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ శశికాంత్ గారు మాట్లాడుతూ కళాశాల స్థాపించిన అప్పటి నుండి నాణ్యతతో కూడిన విద్యను అందించడం వలన విద్యార్థులు 100% ఉత్తీర్ రావడమే కాకుండా 100% ఉద్యోగ అవకాశాలు కూడా పొందుతున్నారని తెలియజేస్తూ మీరందరూ కూడా విద్య పైన అంకితభావం నిబద్ధత కలిగి ఉన్నట్లయితే మీరు కూడా వివిధ కంపెనీలో ఉద్యోగ అవకాశాలు పొందగలరని తెలియజేశారు.అనంతరం కంప్యూటర్ సైన్స్ అండ్ డిజైన్ విభాగాధిపతి డాక్టర్ శ్రీనివాస్ గారు మాట్లాడుతూ సిఎస్డి విద్యార్థులకు వివిధ కంపెనీలో మంచి ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని తెలియజేస్తూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మిషన్ లర్నింగ్ డాటా సైన్స్ గేమింగ్ అండ్ యానిమేషన్ వంటి మొదలు నూతన కోర్సుల పట్ల కూడా సమగ్ర విజ్ఞానము కలిగి ఉండాలని విద్యార్థులకు తెలియజేశారు. తరువాత సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ శ్రీ రామ్ చందు గారు మాట్లాడుతూ సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగ అవకాశాలే కాకుండా నిర్మాణ రంగంలో మరియు ప్రభుత్వ సంస్థలలో కూడా అవకాశాలు ఉన్నాయని తెలియజేస్తూ క్రమంగా తప్పకుండా కళాశాల హాజరైనట్లయితే మంచి భవిష్యత్తు ఉంటుందని తెలియజేశారు చివరిగా కళాశాల పాలనాధికారి పారువెల్ల రామారావు గారు మాట్లాడుతూ విద్యార్థులు చాట్ జిపిటి పైన ఆధారపడకుండా స్వయంగా బుక్స్ రెఫర్ చేస్తూ విజ్ఞానాన్ని మెరుగుపరుచుకోవాలని తీరిక సమయాల్లో లైబ్రరీలో కూర్చుండి వివిధ రకాలైన రిఫరెన్స్ బుక్స్ సబ్జెక్టు సంబంధించిన బుక్స్ మొదలైన బుక్స్ ను క్షుణ్ణంగా చదువుతూ స్వయంగా నోట్ తయారు చేస్తూ ఉండాలి అని తెలియజేశారు. అలాగైతేనే మీ యొక్క బ్రెయిన్ చురుకుగా పనిచేస్తుందని తెలియజేశారు.ఇట్టి కార్యక్రమంలో వివిధ డిపార్ట్మెంట్లో విభాగ్యపతులు మీడియా ఇన్చార్జి గొంతు రమేష్ అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

### శంకరపట్నం మండలంలో

## యాసంగి వరి కోత సీజన్ ప్రారంభం,

**శంకరపట్నం: ఏప్రిల్ 10( ప్రజా జ్యోతి)**కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలో యాసంగి వరి కోత సీజన్ ప్రారంభమైంది ఏప్రిల్ మే నెలలో వరి కోతలు ముమ్మరంగా సాగుతున్నాయి దీనికోసం అధిక సంఖ్యలో హార్వెస్టర్ వినియోగిస్తున్నారు రైతులు నారు పోసిన నుండి దుక్కి చేయడం మొదలు పంట విక్రయ వరకు ఎన్నో వాయప్రయాసాలకు ఓర్చుకున్న అన్నదాతలకు లాభాలు అంతంత మాత్రమే వస్తున్నాయి ఈ ఏడాది యాసంగిలో ఒకవైపు తెగుళ్లు మరోవైపు దోమపోటు గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి మోగి పురుగు ఆకుమచ్చ తెగులు సోకింది పురుగుమందులు పిచికారి చేసిన తీవ్ర నష్టాన్ని మిగిల్చగా వరి కోతలు రైతులకు మోత పడుతుంది. ఇప్పటికే భారీగా ఖర్చు చేసి రైతులు ఇబ్బంది పడుతున్నారు మండల వ్యాప్తంగా వరి కోతలు మొదలయ్యాయి ధాన్యాన్ని కల్లాలకు మిల్లులకు తరలించేందుకు ట్రాక్టర్లు సిద్ధమయ్యాయి

## మర్లవాడలో ఆర్టీసీ బస్సుల రిక్వెస్ట్ స్టాప్ ఏర్పాటు చేయాలి

**బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి సంగ నరేష్**

**చొప్పదండి, ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి):** చొప్పదండి పట్టణ పరిధిలోని 14 వ వార్డు కు చెందిన మర్లవాడ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న రవాణా సమస్యలను వెంటనే పరిష్కరించాలని కరీంనగర్ ఆర్టీసీ 2 డిపో మేనేజర్ ను బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి సంఘ నరేష్ కలిసి శుక్రవారం వినతి పత్రం సమర్పించారు.



మర్లవాడలో సుమారు 80 కుటుంబాలు నివసిస్తున్నప్పటికీ, ఆ ప్రాంతంలో ఆర్టీసీ బస్సులు ఆగే సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులుపడుతున్నారని తెలిపారు.ముఖ్యంగా విద్యార్థులు, మహిళలు, వృద్ధులు ప్రతిరోజూ సుమారు 2 కిలోమీటర్లు నడిచి చొప్పదండి ఎన్.టి.ఆర్. చౌరస్తా చేరుకోవాల్సి వస్తోందని అన్నారు.వర్షాకాలంలో ఈ సమస్య మరింత తీవ్రమై, ప్రజల దైనందిన జీవన విధానాన్ని దెబ్బతీస్తోందని వారు కోరారు. ప్రజల సౌకర్యం కోసం తక్షణమే మర్లవాడలో ఆర్టీసీ బస్సులకు రిక్వెస్ట్ స్టాప్ ఏర్పాటు చేయాలని కోరారు.

## జర్నలిస్టు కుటుంబానికి పరామర్శ



**చొప్పదండి, ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి):** ఇటీవల గుండెపోటుతో మృతిచెందిన సీనియర్ జర్నలిస్ట్ సంబోజి శేఖర్ కుటుంబాన్ని చొప్పదండి చేయూత వెల్ఫేర్ అసోసియేషన్ శుక్రవారం పరామర్శించింది. అసోసియేషన్ తమ వంతు సహాయంగా 50 కేజీల బియ్యం బ్యాగ్‌ను అందజేసింది.ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ, కష్టాల్లో ఉన్న కుటుంబాలకు తోడుగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని తెలిపారు. సంభోజి శేఖర్ మరణం పత్రికా రంగానికి తీరని లోటని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో చేయూత వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొని, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

## రామకోటి పుస్తకాల పంపిణీ



**చొప్పదండి, ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి):** కరీంనగర్ నీలకంఠ భజన మండలి గౌరవాధ్యక్షులు గర్రెపల్లి ఆంజనేయులు, వ్యవస్థాపకులు పంజాల శ్రీధర్ గౌడ్ సహకారంతో చొప్పదండిలో రామకోటి పుస్తకాలను శుక్రవారం పంపిణీ చేశారు. సరళగడ్డ వద్ద గల ఆంజనేయ దేవాలయంలో ఉత్తమ గాయకుడు చీకట్ల లచ్చయ్య ఆధ్వర్యంలో హనుమాన్ మాలధారణ స్వాములు బొడిగె వెంకన్న గురుస్వామి, మంచిర్యాల వాస్తవ్యులు ఠాగూర్ సునీల్ కుమార్ కు 25 రామకోటి పుస్తకాలు అందజేశారు. కార్యక్రమంలో స్వాములు బొడిగ వినయ్, జక్కని విష్ణు, బాలి సంకీర్త ,కేసరి శివ, జంగం రిషిత్, ఠాగూర్ సునీల్ కుమార్ పాల్గొన్నారు.



### ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలను

## పంపిణీ చేసిన సర్పంచ్

**గంగాధర ఏప్రిల్ 10:(ప్రజా జ్యోతి):**గంగాధర మండలం నారాయణపూర్ గ్రామపంచాయతీలో శుక్రవారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు సుంకే పుష్ప, మ్యాకల శోభ, క్యాదాసి లలిత, కు సర్పంచ్ దీకోండా బాబా లక్ష్మి పంపిణీ చేశారు. అలాగే పోతర్ల పద్మ కు రూపాయలు 1,00,116/ విలువ గల కళ్యాణ లక్ష్మి చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ పాలకవర్గ సభ్యులు చిలుముల రాజయ్య , రామడుగు మాధవి , మర్రి ఓదెలు, గుర్రం రమేష్ , జడ లావణ్య , పత్రి శంకరమ్మ , మరియు అధికారులు GPO శైలజ , గ్రామ కార్యదర్శి దీపక్ పాల్గొన్నారు.

### కాలభైరవునికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

**తిమ్మాపూర్ ఏప్రిల్ 10 (ప్రజాజ్యోతి )**కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం అలుగునూరులోని శ్రీ కాలభైరవ ఆలయంలో శుక్రవారం కాళ అష్టమిని పురస్కరించుకొని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ పూజలో ఎమ్మెల్యేతోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కంది అశోక్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల విగ్రహాలను సగర్వంగా ఆవిష్కరించుకుందాం

## తిమ్మాపూర్ జేఏసి నేతలతో ఎమ్మెల్యే కవ్వంపల్లి



**తిమ్మాపూర్ ఏప్రిల్ 10 (ప్రజాజ్యోతి)** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలో ఆర్టీసీ బస్టాండ్ ముందు గత 4 ఏళ్ళ క్రితం నెలకొల్పిన బాబు జగ్జీవన్ రాం, డా.అంబేద్కర్ విగ్రహాల ముసుగులు తొలగించి ఆవిష్కరించేందుకు ప్రభుత్వ పరమైన అనుమతులు వచ్చాయని, త్వరితగతిన మిగతా పనులు పూర్తి చేసి సగర్వంగా,ఘనంగా ఆవిష్కరణ కార్యక్రమం చేసుకుందామని మానకొండూర్ ఎమ్మెల్యే, పిసిసి ఎస్సి సెల్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తిమ్మాపూర్ మండల రాజకీయ, ప్రజాసంఘాల జేఏసి నేతలతో పేర్కొన్నారు.సాంకేతిక కారణాలతో ఆవిష్కరణకు నోచుకోకుండా ముసుగులతో ఉన్న మహనీయుల విగ్రహాల ఆవిష్కరణకు అనుమతులు లభించినందుకు తిమ్మాపూర్ మండల రాజకీయ,ప్రజాసంఘాల జేఏసి పక్షాన శుక్రవారం ఏమ్మెల్యేను క్యాంప్ కార్యాలయంలో కలిసి ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహనీయుల విగ్రహాల సుందరీకరణ,ఆవిష్కరణ కార్యక్రమాలకు ప్రభుత్వం ద్వారా సుమారు 50 లక్షల నిధులను మంజూరు చేయించి అట్టి స్థలాన్ని సుందరంగా నిర్మింకుందామని ఎమ్మెల్యే పేర్కొన్నట్లు జేఏసి సభ్యులు తెలిపారు.విగ్రహాల ఆవిష్కరణ అనుమతుల విషయం లో ఆర్టిసి ఎండి నాగిరెడ్డి తో మాట్లాడగా సానుకూలంగా స్పందించినట్లు పేర్కొన్నారు. ఏప్రిల్ 14 న డాక్టర్ బి ఆర్ అంబేడ్కర్ జయంతి వరకు సుందరీకరణ పనులు పూర్తి కావు కాబట్టి కొంత సమయం తీసుకొని పూర్తి స్థాయిలో పనులు చేసి మంత్రులను, ముఖ్యనాయకులను, గతంలో కృషి చేసిన వారిని పిలిపించుకొని పెద్దఎత్తున కార్యక్రమం నిర్వహించుకుందామని ఎమ్మెల్యే పేర్కొనట్లు జెఏసి సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్లు మాతంగి శంకర్, సుగుర్తి జగదీశ్వరాచారి, వంతడ్పుల సంపత్, దుంద్ర రాజయ్య, సముద్రాల లక్ష్మణ్,కనకం రాములు,సర్పంచ్ పోన్నాల సంపత్, మాజీ సర్పంచ్ లు బోయిని కొమురయ్య,మేడి అంజయ్య,మీసాల అంజయ్య,కవ్వంపల్లి పద్మ, మాతంగి లక్ష్మణ్,నాయకులు కన్నంలక్ష్మన్,అలువాల కోటి,సంగుపట్ల మల్లేశం,ఎంఆర్పిఎస్ అధ్యక్షులు అలువాల సంపత్,కొయ్యడ మురళి,రెడ్డిగాని రాజు,మామిడి అనిల్,మేకల సతీష్,కన్నం నర్సయ్య,సాగర్,లింగం కుమార్,దావ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## కన్నాలలో చలివేంద్రం ప్రారంభించిన సర్పంచ్ గుడిసె గట్టయ్యయాదవ్

**మంథని, ఏప్రిల్ 10 (ప్రజాజ్యోతి):** వేసవి కాలం ఎండల తీవ్రత దృష్ట్యా ప్రజల సౌకర్యార్థం కన్నాల గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్ కన్నాల గ్రామ కూడలిలో చలివేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించారు. కన్నాల వెంకటేశ్వర స్వామి దర్శనార్థం వచ్చే భక్తులు, కన్నాల సిద్ధపల్లి రహదారిలో ప్రయాణించే ప్రయాణికులు, వ్యవసాయ కూలీలు దాహార్తి తీర్చేందుకై కన్నాల గ్రామ కూడలి వద్ద చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని సర్పంచ్ గట్టయ్యయాదవ్ తెలిపారు. ప్రజల దాహార్తిని తీర్చేందుకు కృషి చేసిన సర్పంచ్ గట్టయ్యయాదవ్ ను ప్రజలు, భక్తులు, ప్రయాణికులు అభినందించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ముస్కుల కృష్ణవేణి, వంగల కీర్తన, రామగిరి సంపత్, కావటి రజిత, పంచాయతీ కార్యదర్శి మధుకర్, గ్రామస్తులు కావటి సందీప్, అడిచర్ల సత్యనారాయణ, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## గుంజపడుగు సోలార్ పవర్ ప్లాంట్ ను పరిశీలించిన రంగారెడ్డి జిల్లా సహకార సంఘాల బృందం

- రెండు వారాల్లో విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా పనులు
- పిఎస్ సిఎస్ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్



**మంథని, ఏప్రిల్ 10 (ప్రజాజ్యోతి):** మంథని మండలం గుంజపడుగు గ్రామ శివారులో నిర్మిస్తున్న సోలార్ పవర్ ప్లాంట్ లో మరో రెండు వారాల్లో విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా శరవేగంగా పనులు చేపడుతున్నట్లు మంథని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్ తెలిపారు.మంథని మండలం గుంజపడుగు గ్రామ శివారులో నాలుగు ఎకరాల విస్తీర్ణంలో రూ.3.20 కోట్ల వ్యయంతో పిఎం కుసుమ్ పథకం ద్వారా ఏర్పాటు చేసిన 1 మెగా వాట్ సోలార్ పవర్ ప్లాంట్ ను శుక్రవారం రంగారెడ్డి జిల్లా సహకార సంఘాల కార్యదర్శుల బృందం పరిశీలించింది. ఈ సోలార్ పవర్ ప్లాంట్ లో రోజుకు 5 వేల యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగనుందని సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్ బృందానికి వివరించారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్ రవి, మార్కెటింగ్ అధికారి సైదులు, శంషాబాద్ సహకార సంఘం కార్యదర్శి అర్జున్, ఉప్పరగూడ కార్యదర్శి గణేష్, తుర్కయంజల్ కార్యదర్శి రాం దాసు, బాలానగర్ కార్యదర్శి జై హింద్, మంథని సహకార సంఘ సిబ్బంది దుబ్బాక సదాశివ్, సంగినవేని నరేష్, తదితరులు పాల్గొన్నారు.



## మహిళలకు యూనిఫాం కుట్టు శిక్షణ
# ఉపాధి అవకాశాల పెంపు

**జమ్మికుంట, ఏప్రిల్10 (ప్రజాజ్యోతి ) :** రాష్ట్ర ప్రభుత్వం, మిషన్ డైరెక్టర్ ఆఫ్ మెప్మా ఆదేశాల మేరకు మహిళా సంఘాల సభ్యులకు స్కూల్ యూనిఫాం కుట్టడంలో నైపుణ్యాభివృద్ధి కల్పించేందుకు జమ్మికుంట మున్సిపాలిటీలో నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ జి. స్వరూప రాణి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా పిడి స్వరూప రాణి మాట్లాడుతూ, మహిళా సంఘాల సభ్యులకు ఉపాధి అవకాశాలు పెంపొందించి ఆర్థిక స్వావలంబన సాధించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. "కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడం ప్రభుత్వ లక్ష్యం. మహిళలు తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని స్వయం ఉపాధి ద్వారా ఆదాయం పెంచుకోవాలి" అని పేర్కొన్నారు..మహిళలు ఇప్పటికే ఇంటి వద్ద టైలరింగ్ పనులు చేస్తున్నారని, ఈ శిక్షణ ద్వారా వారికి మరింత సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్యం పెరుగుతుందని తెలిపారు. ఈ శిక్షణలో 41 మంది మహిళా సంఘ సభ్యులు పాల్గొంటున్నారని, ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నాలుగు రోజులపాటు శిక్షణ కొనసాగుతుందని వివరించారు. శిక్షణ పొందుతున్న సభ్యులకు మధ్యాహ్న భోజనంతో పాటు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని, శిక్షణను సమర్థవంతంగా వినియోగించుకుని భవిష్యత్తులో ఉపాధి అవకాశాలను విస్తరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెప్మా డీఎంసీ శ్రీవాణి, ఇంచార్జ్ జ్యోతి, స్వరూప, మంజుల

## జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గిరిధర్ రెడ్డి కి ఆత్మీయ సన్మానం.

**ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 10 ప్రజా జ్యోతి** ఎల్లారెడ్డిపేట మండలం కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గా నియామకం జరిగిన సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఈరోజు తన స్వగృహంలో ఆత్మీయ సన్మానం నిర్వహించారు శాలువా కప్పి సన్మానించారు కాంగ్రెస్ పార్టీకి సేవలు అందిస్తూ పార్టీని బలోతుప్తం చేయడానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా నా కార్యక్రమ సన్మానానికి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గుర్రపు రాములు, పార్టీ కార్యకర్త దగపు నారాయణ, గంట వెంకటేష్, పందిర్ల శ్రీనివాస్ గౌడ్, నవాబ్ ,అంతర్పుల గోపాల్ తదితరులు సన్మానించారు.

## తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఎస్ ఎస్ సి, ఇంటర్మీడియట్ హాల్ టికెట్లు విడుదల:

**జిల్లా విద్యాశాఖాధికారి జి. శారద**



**పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ 09 ప్రజా జ్యోతి;** జిల్లాలో ఏప్రిల్/మే 2026 నెలల్లో నిర్వహించనున్న తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ SSC, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లు విడుదలైనట్లు జిల్లా విద్యాశాఖాధికారి జి. శారద తెలిపారు .ఈ పరీక్షలు ఏప్రిల్ 20 నుండి ఏప్రిల్ 27 వరకు నిర్వహించబడనున్నాయని పేర్కొన్నారు. అభ్యర్థులు తమ హాల్ టికెట్లను అధికారిక వెబ్‌సైట్ https://www.telanganaopenschool.org ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపారు.విద్యార్థుల సౌకర్యార్థం ప్రత్యామ్నాయంగా మీసేవ వాట్సాప్ సర్వీస్ మొబైల్ నెంబర్ 8096958096 ద్వారా కూడా హాల్ టికెట్లను ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం కల్పించినట్లు పేర్కొన్నారు.అభ్యర్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి జి. శారద సూచించారు.



## ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం
# హుండీ ఆదాయం లెక్కింపు

**ఇల్లందకుంట (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 10:**అపర భద్రాద్రిగా ప్రసిద్ధి చెందిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో 2026 బ్రహ్మోత్సవాల సందర్భంగా హుండీ లెక్కింపు కార్యక్రమం ఈరోజు నిర్వహించారు. మార్చి 17 నుంచి ఏప్రిల్ 10 వరకు మొత్తం 24 రోజుల కాలానికి గాను హుండీ ద్వారా ₹20,39,551 రూపాయల ఆదాయం సమకూరినట్లు అధికారులు తెలిపారు. అదేవిధంగా భక్తులు సమర్పించిన మిశ్రమ బంగారం 6 గ్రాములు, మిశ్రమ వెండి 225 గ్రాములు కూడా లెక్కించారు.ఈ హుండీ లెక్కింపు కార్యక్రమం కరీంనగర్ డివిజన్ పరిశీలకులు శ్రీ పి. సత్యనారాయణ పర్యవేక్షణలో నిర్వహించబడింది. కార్యక్రమంలో అర్చకులు శేషం వంశీధరాచార్యులు, నవీన్ కుమార్ శర్మ, ఆలయ కార్యనిర్వహణ అధికారి కందుల సుధాకర్ పాల్గొన్నారు.అలాగే సిబ్బంది మోహన్, మల్లారెడ్డి, సురేందర్ రావు, రమేష్, రాజు, ప్రవీణ్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

## పల్లిమక్త లో ఉచిత కంటి వైద్య శిబిరం.




**కోనరావుపేట, ఏప్రిల్.10(ప్రజాజ్యోతి)** కోనరావుపేట మండలం పల్లిమక్త గ్రామంలోనీ గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ జిన్న అనుష అనిల్ కుమార్,ఆధ్వర్యంలో ఎల్లారెడ్డిపేట అశ్విని హాస్పిటల్ వైద్యుల చే ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు ఇట్టి శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ శిబిరంలో పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొని తమ కంటి సమస్యలను పరీక్షించుకున్నారు వైద్య నిపుణులు రోగులను పరిశీలించి అవసరమైన మందులు ఉచితంగా పంపిణీ చేశారు కొంతమంది రోగులకు శాస్త్ర చికిత్స అవసరమని గుర్తించి వారికి తదుపరి చికిత్స కోసం సూచన అందించారు ముఖ్యంగా వృద్ధులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనడం గమనార్హం ఈ శిబిరాన్ని నిర్వహించిన నిర్వాహకులను గ్రామపంచాయతీ సర్పంచ్ జిన్నా అనూష అనిల్ కుమార్, పాలకవర్గం గ్రామస్తులు అభినందించారు ఇటువంటి సేవా కార్యక్రమాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అభిప్రాయపడ్డారు.